# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 21-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 260 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## చికెన్ బిర్యానీలో కప్ప

హైదరాబాద్,అక్టోబర్20,(నిజం చెపుతాం) చికెన్ బిర్యానీ అంటే అందులో చికెనే ఉండాలి!... కానీ, హైదరాబాద్ గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ మెస్ లో చికెన్ బిర్యానీలో కప్ప ప్రత్యక్షమైంది. ఓ విద్యార్థికి వడ్డించిన బిర్యానీలో కప్ప కనిపించడంతో అందరూ నివ్వెరపోయారు. ఈ విషయాన్ని విద్యార్థులు మెస్ ఇన్చార్జి దృష్టికి తీసుకెళ్లారు.

## బద్వేల్ ఘటన...

వైఎస్సార్,అక్టోబర్20,(నిజం చెపుతాం) వైఎస్సార్ జిల్లా బద్వేలులో ఓ ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ పోసి నిప్పంటించి, ఆమె మృతికి కారణమైన విఘ్నేశ్ అనే యువకుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ నేడు నిందితుడ్ని మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ కేసు వివరాలు తెలిపారు.

# మీరెక్కడున్నా ...హైదరాబాద్‌ను....
# తెలంగాణను ప్రమోట్ చేయండి

- గచ్చిబౌలి ఐఎస్ బీలో నాయకత్వ సదస్సు
- హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- నాయకులకు తెగువ, త్యాగం అనే రెండు లక్షణాలు ఉండాలని వెల్లడి
- గొప్ప పనులు చేయాలంటే తెగించాల్సిందేనని స్పష్టీకరణ
- సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద,అక్టోబర్20,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బీ) నాయకత్వ సదస్సుకు హాజరయ్యారు. దీనిపై ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. ఐఎస్ బీ ఈ ఏడాది 'నవ్య భారతదేశంలో నాయకత్వం' అనే అంశాన్ని ఎంపిక చేసుకోవడం అభినందనీయం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "నా ఉద్దేశం ప్రకారం... నాయకులకు రెండు ప్రధాన లక్షణాలు ఉండాలి. అవి తెగువ, త్యాగం. గొప్ప గొప్ప కార్యాలు సాధించాలంటే తెగించి నిర్ణయాలు తీసుకోవాలి. ఐఎస్ బీ విద్యార్థులు అసాధారణ ప్రతిభాపాటవాలు ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఐఎస్ బీ విద్యార్థులకు నేనిచ్చే పిలుపు ఏంటంటే... ప్రపంచంలో మీరెక్కడ ఉన్నా హైదరాబాద్ ను, తెలంగాణను ముందుకు తీసుకెళ్లేలా వ్యవహరించండి" అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. కాగా, ఐఎస్ బీ సదస్సు సందర్భంగా రేవంత్ రెడ్డి ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రాంగణంలో ఓ మొక్కను నాటారు.



## రేవంత్ సర్కారుపై ధ్వజమెత్తిన కిషన్ రెడ్డి

### - గ్రూప్-1 అభ్యర్థుల విషయంలో ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని హితవు

హైదరాబాద,అక్టోబర్20,(నిజం చెపుతాం) తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్ర బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మరోసారి ధ్వజమెత్తారు. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనలు, సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం ఘటనతో హైదరాబాద్ అట్టుడుకుతోందని అన్నారు. నిన్న సికింద్రాబాద్ లో వీహెచ్ పీ కార్యకర్తలపై విచక్షణ రహితంగా లాఠీచార్జి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిని ఉగ్రవాదులను కొట్టినట్టు కొట్టారని విమర్శించారు. నగరంలో పలు హిందూ పండుగలపై ఆంక్షలు విధించారని, కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా? అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. హిందువులపై ఎందుకీ వివక్ష వైఖరి? అంటూ ధ్వజమెత్తారు. ఇక, గ్రూప్-1 అభ్యర్థులపైనా లాఠీలు ఝుళిపించారని, ఇంతకంటే దారుణం ఉంటుందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇకనైనా గ్రూప్-1 అభ్యర్థుల విషయంలో తన మొండి వైఖరి వీడాలని కిషన్ రెడ్డి హితవు పలికారు.



## నీ తాటాకు చప్పుళ్లకు... భయపడేది లేదు

### - హరీశ్ రావు

హైదరాబాద,అక్టోబర్20,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తన విమర్శల దాడిని కొనసాగించారు. బుల్డోజర్ ఎక్కిస్తే, పేదల కోసం చావడానికైనా సిద్ధమని ప్రకటించారు. పేదల ఇళ్లు కూలగొడితే ఊరుకునేది లేదు... నీ వెంట పడుతూనే ఉంటాం అని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. "మూసీ సుందరీకరణకు అడ్డువస్తే నన్ను, కేటీఆర్ ను బుల్డోజర్ల కిందేసి చంపేస్తాడట! మిస్టర్ రేవంత్ రెడ్డీ... నువ్వు చంపుతానన్నా, నువ్వు కేసులు పెడతానన్నా మేం భయపడేది లేదు... అట్లా భయపడే వాళ్లమైతే కేసీఆర్ నాయకత్వంలో పనిచేసేవాళ్లం కాదు! కేసీఆర్ గీసిన గీతలో, ప్రాణాలకు తెగించి, కేసులకు భయపడకుండా పోరాడాం కాబట్టే తెలంగాణ తీసుకువచ్చాం. ఇవాళ నీ తాటాకు చప్పుళ్లకు భయపడతామా!" అంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనలో రైతుబంధు రావడం లేదని, ప్రభుత్వంపై పోరాటం చేయాలని హరీశ్ రావు పిలుపునిచ్చారు. పెన్షన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారని, రేవంత్ రెడ్డి మోసాలను ప్రజలు గ్రహిస్తున్నారని పేర్కొన్నారు.



## రెచ్చిపోయిన ఉగ్రవాదులు

### కాల్పుల్లో వైద్యుడు సహా ఆరుగురు మృతి

శ్రీనగర్, అక్టోబర్20,(నిజం చెపుతాం): జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. గాందర్‌బల్ జిల్లాలోని సోన్‌మార్గ్ ప్రాంతంలో ఓ సొరంగ మార్గం నిర్మాణ ప్రదేశంలో ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఓ వైద్యుడు సహా మరో ఐదుగురు వలస కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న భద్రతా బలగాలు ఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఉగ్రవాదుల కోసం వేట కొనసాగిస్తున్నాయి భద్రతా దళాలు. దాడి చేసిన వారిని గుర్తించడానికి సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. పరిస్థితిని అంచనా వేయడానికి కాశ్మీర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజిపి), వికె బిర్డితో సహా ఉన్నత భద్రతా అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ దాడిని జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా ఖండించారు. ఇదో పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. సోన్ మార్గ్ ప్రాంతంలో స్థానికేతర కార్మికులపై దాడి దిగ్భ్రాంతికరమని అన్నారు. ఇది దారుణ ఘటన అని వ్యాఖ్యానించారు. బాధితులు కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులో పనిచేస్తున్నారు. నిరాయుధులైన అమాయకులపై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా అని ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ఇద్దరు ఉగ్రవాదులు తుపాకులతో కాల్పులు జరపడంతో ఆరుగు మృతి చెందారని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. మరో ముగ్గురు గాయపడ్డారని తెలిపారు. కాగా, రెండు రోజుల క్రితమే షోపియాన్ జిల్లాలో బీహార్‌కు చెందిన వలస కార్మికుడిని ఉగ్రవాదులు చంపారు. కేంద్ర పాలిత ప్రాంత ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేసిన నాలుగు రోజులకే ఈ దాడులు జరిగాయి.




## బంగాళాఖాతంలో 'దానా' తుపాను...

### - రాగల 24 గంటల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం
### - తుపానుగా మారే అవకాశం ఉందన్న ఆర్ఎంసీ
### - వాయువ్య దిశగా పయనిస్తుందని వెల్లడి

వైశాఖ్,అక్టోబర్20,(నిజం చెపుతాం) బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం క్రమంగా బలపడి వాయుగుండంగా, ఆపై తుపానుగా మారనుందని చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ సంస్థ (ఆర్ఎంసీ) వెల్లడించింది. ఈ తుపానుకు 'దానా' అని నామకరణం చేసినట్టు తెలిపింది. రాగల 24 గంటల్లో ఉత్తర అండమాన్ సముద్రాన్ని ఆనుకుని తూర్పు మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని ఆర్ఎంసీ వివరించింది. ఇది వాయవ్య దిశగా పయనించి నైరుతి బంగాళాఖాతంలో ప్రవేశిస్తుందని పేర్కొంది.కాగా, ఈ అల్పపీడనం అక్టోబరు 22 నాటికి వాయుగుండంగా, అక్టోబరు 23 నాటికి తుపానుగా మారే అవకాశం ఉన్నట్టు భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఈ నెల 25న కోస్తాంధ్ర, యానాంలో అక్కడక్కడ అతి భారీ వర్షాలు... ఈ నెల 20, 24 తేదీల్లో కోస్తాంధ్ర, యానాంలో కొన్నిచోట్ల భారీ వర్షాలు... ఈ నెల 20న రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ వెల్లడించింది. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు ఈ నెల 21 కల్లా తిరిగొచ్చేయాలని సూచించింది.

## రియల్ ఎస్టేట్‌కు హైడ్రా భరోసా..




హైదరాబాద్,అక్టోబర్20,(నిజం చెపుతాం) గ్రేటర్ పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలతో సంచలనం సృష్టించిన హైడ్రా తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది. కూల్చివేతలకు సంబంధించి రియల్ ఎస్టేట్ వర్గాల్లో నెలకొన్న భయాందోళనలపై స్పష్టతనిచ్చింది. అనుమతులు ఉన్న నిర్మాణాలను కూల్చివేయబోమని, చట్టబద్ధంగా చేపట్టిన వెంచర్ల విషయంలో ఆందోళన అక్కర్లేదని భరోసా కల్పించింది. రియల్ ఎస్టేట్‌కు భరోసా కల్పించేలా సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఇచ్చిన ఆదేశాలకు కట్టుబడి ఉంటామని ప్రకటనలో పేర్కొంది. 'చెరువుల వద్ద అనుమతులున్న నిర్మాణాలను కూడా హైడ్రా కూల్చివేస్తుందంటూ ప్రచారం జరుగుతోంది. అయితే, చెల్లుబాటయ్యే అనుమతులున్న నిర్మాణాలను కూల్చివేయడం జరగదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. సీఎం ఆదేశాలకు హైడ్రా కట్టుబడి ఉంది" అని హైడ్రా స్పష్టం చేసింది.





## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా వినతి పత్రం అందజేత



వలిగొండ అక్టోబర్ 20 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామ జై భీమ్ సేన ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా హైదరాబాదులోని డిప్యూటీ డైరెక్టర్, షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ అధికారికి వినతి పత్రం అందజేశారు. జై భీమ్ సేన అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య మాట్లాడుతూ వర్గీకరణ ఉప కులాల వారీగా కాకుండా అన్ని కులాలకు సమ న్యాయంగా పంచాలని అన్నారు. వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయంగా సర్వే చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సేన గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుందర్ రావు, గౌరవ సలహాదారులు వల్లమల్ల స్వామి, ఉపాధ్యక్షులు కట్ట సురేష్, వల్లమల్ల రాజు, జాయింట్ సెక్రెటరీ సంగిశెట్టి రమేష్, ఎర్ర మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి కొండ పై బ్యాటరీ వాహనాల షెడ్డు,విరాళాల సేకరణ కేంద్రం ప్రారంభించిన విప్ బీర్ల



మొదటి విరాళంగా ఒక లక్ష 116 అందజేత

యాదగిరిగుట్ట,అక్టోబర్20(నిజంచెపుతాం)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి కొండపైన వయోవృద్ధులు, దివ్యాంగులు,చిన్న పిల్లల తల్లులు బ్యాటరీ వాహనం కోసం వేచి ఉండు షెడ్డును ఆదివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా వృద్ధులను బ్యాటరీ వాహనం లో ఎక్కించుకొని కొండపైకి తీసుకొని వెళ్లారు.దేవస్థానానికి దాతలు అందించే విరాళాల సేకరణ కోసం ప్రత్యేకమైన కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మొదటి విరాళంగా లక్ష నూట పదహారు రూపాయలను దేవస్థాన ఈవో కి అందజేశారు.అనంతరం శ్రీ లక్ష్మి నరసింహస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో భాస్కరరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ విఠల్ నాయక్,మున్సిపల్ చైర్మన్ సుధా,మాజీ ఎంపీపీ శ్రీశైలం, గుండ్లపల్లి భరత్ గౌడ్,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,ఆలయ అధికారులు,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బిఆర్ఎస్ నిరసన కార్యక్రమం



చౌటుప్పల్,అక్టోబర్ 20(నిజం చెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు ఆదివారం చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ కూడలి జాతీయ రహదారి65 పై ధర్నా నిర్వహించి, ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో రైతులకు పంట పెట్టుబడి సహాయం ఒక ఎకరానికి 10000/-వేలు సరిపోవు మేము అధికారంలోకి వస్తే 15000/-వేల రూపాయలు ఇస్తామని అంతేకాకుండా వరి ధాన్యానికి క్వింటాలకు 500/- రూపాయల బోనస్ ను కూడా ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రైతులను ప్రజలను వివిధ రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీలు,విచారణల పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాసరెడ్డి,బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ మున్సిపల్ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్,మున్సిపాలిటీ కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్ యాదవ్, గ్రంథాలయం మాజీ చైర్మన్ ఊడుగు మల్లేష్ గౌడ్,ఊడుగు నర్సింహా గౌడ్ నాయకులు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి,గంగాదేవి రమేష్ బాబు,రమనగోని రఘు,బండి నరసింహ, బాతరాజు యాదయ్య, మునుకుంట్ల నరసింహ గౌడ్,ముర్షద్, లింగస్వామి,రాజు,నీల శేఖర్,పిన్నింటి శ్రీధర్ రెడ్డి,కరంటోతు భాస్కర్ నాయక్,ఆకాశ్ రెడ్డి,జానీ,దోర్నాల నరేష్,బండ్ల శ్రీకాంత్ యాదవ్,తూర్పుంటి యాదయ్య,బూడిది ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



జనయేత్రీ ఫౌండేషన్, షిటీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

పాల్గొన్న మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు....

మిర్యాలగూడ అక్టోబర్ 20 (నిజం న్యూస్)

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని జనయే త్రీ ఫౌండేషన్, మిర్యాలగూడ షి టీమ్ ఆధ్వర్యంలో కైరేలి పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన డ్రగ్స్, ఆన్లైన్ బెట్టింగ్ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా యువకులు తమ జీవితాలు బాగుపడాలన్నా నాశనం కావాలన్నా 9,10 తరగతులు ఒక మలుపు అన్నారు. విద్యార్థులు, యువత బుద్ధిగా చదువుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటే వారి జీవితం బాగుపడుతుందన్నారు. విద్యార్థులు మంచి పయనంలో నడవాలని సూచించారు. ఈ సదస్సులో షీ టీం ఎస్సై నరేష్, ఏఎస్ఐ బిక్షం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, వద్య వెంకట్ రామ్, ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు పల్లె కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి, తాజ్ బాబా, ఫౌండేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాజాల కృష్ణ, ఫౌండేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, కైరేలి పాఠశాల కరస్పాండెంట్ షేక్ అహ్మద్, డాక్టర్ బాలాజీ, అడ్వకేట్లు జాకీర్, శ్రీధర్ గౌడ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, వరంగల్ జిల్లా జాన యేత్రి ఫౌండేషన్ అధ్యక్షులు రహీం ఖాన్, ఆరీగుద్దీన్, యాదగిరి, షాహిద్, రఫీ చరణ్ రాఘవ, అలీముద్దీన్, అమీర్ అలీ, రషీద్ , సోహేల్ , హేమ్లు, అభినందన సందీప్ షేర్ హౌస్, లింగరాజు, విజయ్, సైదులు, ద్రోణాచారి లక్ష్మణ్ మస్తాన్ అంజి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై బీఆర్ఎస్ నిరసన

రైతు నోట్లో మట్టి కొట్టిన రేవంత్ రెడ్డి.. సట్టు తిరుమలేష్

రాజాపేట,అక్టోబర్20(నిజంచెపుతాం)



రైతు రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రాజాపేట మండల కేంద్రం గాంధీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశానుసారం, వానాకాలం రైతు భరోసా ఎక్కువట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలకు నిరసనగా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా క్యాబినెట్ సబ్ కమిటీ, కొత్త గైడ్ లైన్స్ అంటూ డ్రామాలు చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు చేస్తున్న అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్ సహించదని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధుకు రాం రాం చెబుతుందని ఎన్నికల ముందు కేసీఆర్ చెప్పిన మాట రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాలనిజం చేసింది అన్నారు. వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి రేవంత్ రెడ్డి రైతు నోట్లో మట్టి కొట్టారన్నారు. వానాకాలం రైతు భరోసా ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వాల్సిందేనని.. లేదంటేకాంగ్రెస్ నాయకులను ఎక్కడికి అక్కడ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోపిఎసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,గుంటి మధుసూదన్ రెడ్డి,చామకూర గోపాల్,కాకల్లా ఉపేందర్, గుర్రం నరసింహులు, బడిదే వీరేశం,రామిండ్ల నరేందర్,గుంటి కృష్ణ, పల్లె సంతోష్, లక్ష్మణ్ నాయక్, కరీం, గంధమల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేయాలి



మిర్యాలగూడలో పెల్లుబికిన బీఆర్ఎస్ నిరసనలు

రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచిన గులాబీ శ్రేణులు

రైతు భరోసాకు ఎగనామం పెట్టేందుకు రేవంత్ సర్కార్ కుట్ర

కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను ఎండగడతాం

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ రేవంత్ సర్కార్ అమలు చేయాలి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు డిమాండ్ వానాకాలం పంటకు రైతు భరోసా ఇచ్చేదిలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేసిన ప్రకటన పెను దుమారం రేపింది. రైతు భరోసా నిధులను విడుదల చేసేందుకు రేవంత్ సర్కార్ మొండి చేయి చూపుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సబ్ కమిటీ నివేదిక వచ్చాకే రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని మంత్రి తుమ్మల చేసిన ప్రకటన అన్నదాతలను తీవ్ర ఆందోళకు గురి చేసింది. రేవంత్ సర్కార్ తీరుపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు మండిపడుతున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు నేతృత్వంలో నిరసనలు పెల్లుబికాయి. కార్యక్రమంలో డీసీఎంఎస్ నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీ కో-ఆప్షన్ మాజీ సభ్యుడు మోసిన్ అలీ, మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్లు బైరం సంపత్, యెడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉద్యమ నాయకులు అన్నభీమోజు నాగార్జునా చారి, మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్, చిర్ర మల్లయ్య యాదవ్, చౌగాని బిక్షం గౌడ్, మహిళా కార్యదర్శి కోదాటి రమ, స్వర్ణలత, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే బీసీ విదేశీ విద్యానిధి పథకానికి నిధులు విడుదల చేయాలి



మిర్యాలగూడ అక్టోబర్ 20 (నిజం న్యూస్)

విద్యార్థుల సంఖ్యను 300 నుంచి 3,000 మందికి పెంచాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి బీసీ నేత లింగంగౌడ్ విజ్ఞప్తి

పూలే విదేశీ విద్యా నిధికి విడుదల చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి వినతి పత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతు విదేశాలలో చదువుకునే మెరిట్ బీసీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల రూపాయల చొప్పున విదేశీ విద్యా నిధి పథకం అమలు చేస్తుందని అది వస్తుందనే ఆశతో విద్యార్థులు విదేశాలకు చదువుకునేందుకు వెళ్లారని గత రెండు సీజన్ ల నుంచి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారే గాని ఆ తర్వాత వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని తెలిపారు.మహాత్మ జ్యోతిబాపూలే బిసి విదేశీ విద్యానిధి పథకాన్ని నిధుల విడుదల చేయాలని అర్హులైన వారిని జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ సంవత్సరం జనవరి,ఆగస్టు మధ్యలో ఐదు వేల మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారని,నెలలు గడుస్తున్న అభ్యర్థులను ఖరారు చేయడం

## మహా శాస్త్ర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురు పురస్కారం అందుకున్న బొబ్బిళ్ళ మురళి



చౌటుప్పల్,అక్టోబర్ 20(నిజంచెపుతాం):

మహా శాస్త్ర సేవా సంఘం హైదరాబాద్ వారు మణికంఠ ఫంక్షన్ హాల్ ఉప్పల్ హైదరాబాదులో ఏర్పాటు చేసిన గురు పురస్కారం ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో ఆదివారం బొబ్బిళ్ళ మురళి గురు స్వామికి గురు పురస్కారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మహా శాస్త్ర సేవా సంఘం ట్రస్ట్ చైర్మన్ సూదగాని రాజు గురుస్వామి మరియు వారి ట్రస్ట్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కేరళ నుండి నాయర్ పొట్టి తంత్రి మరియు నరసింహ తండ్రి,రాజు దేశ్ పాండే గురుస్వామి, అఖిల భాతయ ప్రత్యక్ష ప్రచార సమితి వ్యవస్థాపకులు కేశవులు గురుస్వామి గార్ల చేతుల మీదుగా ఈ గురు పురస్కార అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు గురు స్వాములు మాట్లాడుతూ ఈ సంవత్సరం శబరిమల కేరళలో ఏర్పాట్ల గురించి ప్రతి సంవత్సరం శబరిమలకు వెళ్లే భక్తుల్లో 70% తెలుగు వాళ్లే ఉంటున్నారు.కాబట్టి అక్కడ యాత్రికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు శబరిమల వారు భక్తులకు దర్శనం మరియు వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహా శాస్త్ర సేవా సంఘం ట్రస్ట్ చైర్మన్ సూదగాని రాజు మరియు ట్రస్ట్ సభ్యులు గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, అక్టోబర్ 20(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం



గౌరాయపల్లి గ్రామంలో ఆదివారం ఐకెపి ఆధ్వర్యంలో.. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రైతులు పండించిన ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని. రైతులు కొనుగోలు కేంద్రంలోని ధాన్యం అమ్ముకోవాలన్నారు.దళారుల చేతిలో మోసపోవద్దని, సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని.ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, వైస్ చైర్మన్ మదర్ గౌడ్, డైరెక్టర్లు మాడోత్ విట్టల్ నాయక్, బాలరాజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బింగిలక్ష్మీపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిన్న హరినాథ్ రెడ్డి, సాదువల్లి మాజీ ఎంపీటీసీ ఎడ్ల రామ్ రెడ్డి, పన్నీరు వీరేశంరైతులు తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఉచిత వైద్య శిబిరం 250 మందికి సేవలు అందించిన నరాల వైద్యులు గోపాలం శివన్నారాయణ



మిర్యాలగూడ అక్టోబర్ 20 (నిజం న్యూస్)

నవజ్యోతి పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిభిరంలో ప్రముఖ నరాల వైద్యులు గోపాలం శివన్నారాయణ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై సలహాలు అందించారు. ఈ కార్యక్రమం జన విజ్ఞాన వేదిక వారు నిర్వహించారు, ఇందులో 250 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణ కోసం మార్గదర్శకాలు, మందులు అందజేశారు.ఈ సందర్భంగా గోపాలం శివన్నారాయణ మాట్లాడుతూ, “ఈ రోజుల్లో శారీరక శ్రమ లేకుండా ఉండటం, తగిన ఆహార అలవాట్ల లోపం వంటి కారణాల వల్ల అనేక వ్యాధులు రావడం సహజమైందని, వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని మెరుగుపరుచుకోవాలి” అన్నారు.జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సుదర్శన రెడ్డి మాట్లాడుతూ, “ఈ విధమైన శిభిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి, ముఖ్యంగా పేదవారికి ఈ సేవలు ఎంతో ఉపయోగపడతాయి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిరాహకులు రమణారెడ్డి, కోలా శ్రీనివాస్, మేరాల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, నహిమా, మహిత, కోటా నాయక్, హరి, నక్క శ్రీనివాస్, రామచంద్రయ్య, ఉస్మాన్ అలీ, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ పై ఎమ్మెల్యే స్పష్టమైన వైఖరిని ప్రకటించాలి

ఆలేరు అక్టోబర్ 20 (నిజం చెపుతాం)



గత సంవత్సరం జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మేము అధికారంలోకి వస్తే 100 రోజులలోపు ఆలేరులో రెవెన్యూ డివిజన్ గా మరియు రైల్వే గేట్ అండర్ పాస్ బ్రిడ్జ్ అసంపూర్తి నిర్మాణం పూర్తి చేయిస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగినది.బీర్ల ఐలయ్య ఎమ్మెల్యేగా గెలిచి దాదాపు 10 నెలలు కావస్తున్నా ఇంత వరకు ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సంబంధించి అధికార ప్రకటన రాలేదు అలాగే రైల్వే గేట్ అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాలేదనీ ఇది చాలా శోచనీయం అని ఎమ్మెల్యే ఓట్ల కోసమే ఎన్నికల ముందు హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత హామీలన్నీ గాలికి వదిలేస్తున్నారాన్నారు.ఓట్ల కోసమే హామీలు ఇస్తున్నారు తప్ప అభివృద్ధిపై ఎలాంటి చిత్తశుద్ధి లేదు అనే దానికి నిదర్శనం అన్నారు.ఆలేరు అభివృద్ధి జరగాలంటే రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు అయితే తప్ప వేరే అవకాశం లేదని ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గత ఐదు సంవత్సరాల నుండి అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించడం జరిగినదనీ, ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై మరియు రైల్వే గేట్ అండర్ పాస్ అసంపూర్తి నిర్మాణం పై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వైఖరి పట్ల తీవ్రంగా ఖండించిన అఖిల పక్ష కమిటీ,ఈ విషయం పై ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య స్పందించి ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి నీ కలిసి అధికారిక ప్రకటన చేయించాలని అలాగే రైల్వే గేట్ అండర్ పాస్ అసంపూర్తి నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్థానిక వైఎస్ఎన్ గార్డెన్ వద్ద నిర్వహించిన అఖిలపక్ష కమిటీ అత్యవసర సమావేశంలో డిమాండ్ చేశారు.లేని పక్షంలో త్వరలో ఉద్యమ కార్యచరణ ప్రకటించి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపు నూరి వీరేశం,కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్,చెక్క వెంకటేష్,మొరిగాడి శేఖర్,ఎండి.సలీం,బాంబే రవి,కామెడీ ఉప్పలయ్య,కళ్లెపు అడవయ్య,పంగరవి,కట్ట సమరసింహారెడ్డి,మెజారి కుమార్,రవి,అశోక్,సముద్రాల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ నాగన్నకు సుద్దాల హనుమంతు అవార్డ్ దక్కడం హర్షణీయం....... లింగంగౌడ్

మిర్యాలగూడ అక్టోబర్ 20 (నిజం న్యూస్)



హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సుద్దాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగి సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కార అవార్డ్ అరుణోదయ నాగన్నకు దక్కడం పట్ల బీసీ సంక్షేమ సంఘం ఆధ్యర్యంలో చిరు సత్కారం చేసి అభినందించడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతు పాటే ప్రాణంగా పాడే గొప్ప కళాకారుడు నాగన్న అని, ఆయనకు ఈ అవార్డు దక్కడం సముచితమే నన్నారు.నాగన్న పాటలన్ని పోరాటానికి గుర్తుగా ఉంటాయన్నారు.

## జీవో 29తో ఎస్సీ,ఎస్టీలకు తీవ్ర నష్టం - బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్



మిర్యాలగూడ అక్టోబర్ 20 (నిజం న్యూస్). జీవో 29 అమలుతో ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగ నియామకాల్లో తీవ్ర నష్టం వాటిల్లుతుందని బంజార ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, టీజీయుఎస్ నాయకులు తిరుపతి నాయక్ లు అన్నారు.ఆదివారం మిర్యాలగూడలో జరిగిన బంజారా ఉద్యోగుల సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఉద్యోగ,ఉపాధ్యాయ నియామకాల్లో మెరిట్ కమ్ రోస్టర్ పాటించాలని కోరారు.29 జీవో వల్ల ఎస్సీ,ఎస్టీలను వారి రిజర్వేషన్ మేరకే పరిమితం చేస్తున్నారని చెప్పారు.మెరిట్ లో మార్కులు సాధించిన ఎస్సీ,ఎస్టీలను వారు సాధించిన మార్కుల ఆధారంగా జనరల్ లో ఎంపిక చేయాలని కోరారు.జీవో 29ను సవరణ చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సూచించారు. జీవో వివాదం లేకుండా,భవిష్యత్ లో నియామకాల్లో ఎస్సీ, ఎస్టీలకు నష్టం వాటిల్లకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.సమావేశంలో సంఘం నాయకులు మక్ల నాయక్, జమ్లా నాయక్, సైదా నాయక్,శ్రీను,రమేష్,రాంబాబు,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ లో బీసీ చైతన్య సదస్సు విజయవంతం చేయాలని పిలుపు - జేఏసీ నాయకులు



మిర్యాలగూడ అక్టోబర్ 20(నిజం న్యూస్). నవంబర్ 3న మిర్యాలగూడలో జరగనున్న బీసీ చైతన్య సదస్సు విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం బీసీ భవన్‌లో జరిగిన సన్నాహక సమావేశంలో జేఏసీ నాయకులు కోల సైదులు ముదిరాజ్ అధ్యక్షతన బీసీ నాయకులతో చర్చించారు. ఈ సమావేశంలో కోల సైదులు, మారం శ్రీనివాస్, దాసరాజు జయరాజు, తమ్మడబోయిన అర్జున్, రాపోలు పరమేశ్, చిలుమరి కృష్ణయ్య, నాగార్జున చారి, బంటు సైదులు, పొదిల శ్రీనివాస్, తిరుమలగిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.జనాభా దామాషా ప్రకారం బీసీలకు అన్ని రంగాల్లో ప్రాముఖ్యత కల్పించి, చట్టసభల్లో యాభై శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బీసీల మేధావులతో నిర్వహించనున్న ఈ సమావేశానికి శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, ఆర్. కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు మేకపోతుల నరేందర్ గౌడ్ తదితర ప్రముఖులు హాజరుకానున్నట్లు వారు తెలిపారు.పుప్పాల సత్యం, బంటు కవిత, సత్యనారాయణ, నల్లగంతులు నాగభూషణం, పొదిల సైదులు, మహేష్ గౌడ్, చేగొండి మురళి యాదవ్, జూలకంటి సత్యం, నేతి సత్యనారాయణ, పున్న రాములు, ఈశ్వర చారి, చిలకల మురళి, చల్ల సోమలింగం, సైదులు, రాములు, సరిత, సైదమ్మ, దుర్గమ్మ, చిమట ఎర్రయ్య, రజక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## .ఎద్దు ఏడ్చిన ఏవుసం రైతు ఏడ్చిన రాజ్యం చరిత్రలో బాగుపడలేదు.



.చావు కబురు చల్లగా చెప్పిన మంత్రి తుమ్మల.

తిరుమలగిరి (సాగర్ )అక్టోబర్ 20 (నిజం న్యూస్)

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భగత్ ఆదేశానుసారం తిరుమలగిరి సాగర్ మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాలం రైతు భరోసా ను ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరసనగా తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ అలవి గాని హామీలు ఇచ్చి రైతులను మోసం చేసి రైతు భరోసా నిధులు వేయకుండా రైతులను దగా చేసిందన్నారు ఇప్పటికైనా ఆలోచించి రైతు భరోసాను ప్రతి ఎకరాకు ఖరీఫ్ రబికి సంబంధించి ఒక ఎకరాకు 15 వేల రూపాయలు చొప్పున వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్ష నాయక్ , మేరావత్ హాతిరామ్ యూత్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శీను ముదిరాజ్ రమావత్ భాను రాథోడ్ నల్లబోతు శంకర్ పెరిగి రవి ఎంపీటీసీ బగ్గ నాయక్ ఎల్లయ్య బుచ్చిబాబు అబ్బయ్య గుండాల కృష్ణ ,కోటి నల్లబోతుకొండలు తులసి రామ్ నంద తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్ల కుర్రాడు పేదలకు అన్నదానం - ప్రభుత్వ పాఠశాలకు బీరువాను అందజేసి ఆదర్శంగా నిలిచిన చిన్నారి




మిర్యాలగూడ, అక్టోబర్ 20(నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణానికి చెందిన భవిరిశెట్టి శ్రీనివాస్ అనే నాలుగేళ్ల చిన్నారి పేదలకు అల్పాహార వితరణ చేసి, ప్రభుత్వ పాఠశాలకు బీరువాను అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. తన పుట్టినరోజు సందర్భంగా చేసిన ఈ సత్కార్యంతో అందరి మనసుల్ని గెలుచుకున్నాడు.లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వారు నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ 713వ రోజు కార్యక్రమంలో భాగంగా, భవిరిశెట్టి మధు-స్వప్న దంపతుల పుత్రుడు శ్రీనివాస్, తన దాచుకున్న డబ్బులతో పేదలకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని చేపట్టాడు. సందర్భంగా మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లయన్ మాసెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, నాలుగేళ్ల వయసులోనే పేదలకు సాయం చేయాలనే ఆలోచనను కలిగిన శ్రీనివాస్ గుప్త కు అభినందనలు తెలుపుతూ, లయన్స్ క్లబ్ తరఫున ఆయనకు ఆశీర్వాదాలు అందిస్తున్నట్లు తెలిపారు.

చిరంజీవి శ్రీనివాస్ గుప్తా, తను కేవలం అల్పాహార వితరణకే కాకుండా వెంకటాద్రిపాలెం ప్రభుత్వ పాఠశాలకు బీరువాను అందజేసి తన వంతు సాయాన్ని చేసినట్లు వివరించారు. “ఇలాంటి మంచిపనులు మరింత అభివృద్ధి చెందాలని, చిన్నారి భవిష్యత్తులో చక్కటి విద్యాబుద్ధులు, ఆయురారోగ్యాలు కలగాలని భగవంతుడిని కోరుకుంటున్నాం” అని మాసెట్టి శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో చిలక స్వప్న-జానారెడ్డి, సూదిని వెంకటరెడ్డి-లక్ష్మమ్మ, కోలా సైదులు, సింగు రాంబాబు, రామ్ రెడ్డి, గట్టు వెంకటేశ్వర్లు, పరమేష్, తారా సింగ్ తదితరులు పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు.చిన్నారుల చేత కేకును కట్ చేయించి, వారితో కలిసి ఈ ఆదర్శపూర్ణ కార్యక్రమాన్ని జరిపిన లయన్స్ క్లబ్ సభ్యులు, జన్మదినం సందర్భంగా పిల్లలపై తమ శుభాకాంక్షలు అందజేశారు.

## కట్టేబోయిన పాపారావు, పగిడిమర్రి ఆనంతాచారి, మట్టపల్లి వెంకయ్య చిత్రపటాలకు నివాళులు అర్పించిన నల్లమోతు, తిప్పన

మిర్యాలగూడ అక్టోబర్ 20 (నిజం న్యూస్)







మిర్యాలగూడ మండల గూడూరు కు చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టేబోయిన పాపారావు %డ% మిర్యాలగూడ పట్టణము శాంతినగర్ కు చెందిన పగిడిమర్రి ఆనంతాచారి మరియు మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్ గారి బాబాయి మట్టపల్లి వెంకయ్య ఇటీవలే స్వర్గస్తులయినారు.. కాగా ఈ రోజు వారి పెద్దకర్మలు కుటుంబసభ్యులు నిర్వహించారు. ఈ పెద్దకర్మలకు మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు మరియు తిప్పన విజయసింహ రెడ్డి హాజరై వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళ్ళు అర్పించి ప్రగడా సంతపాన్ని తెలిపారు.. వారి వెంట నల్లగొండ జిల్లా రైతు బంధు మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఉద్యమ నాయకులు ఆన్నబీమోజు నాగార్జున చారి, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, అయిల వెంకన్న, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండి. షోయబ్, బొడ్డు నందకిశోర్ యాదవ్, గంగుల బిక్షం, ఫయాజ్, వడిత్య శివ, పందిరి వేణు, సత్యనారాయణ చారి, %బూజఖ% ప్రసాద్, పులి జగదీష్ బాబు, మాలావత్ రవీందర్ నాయక్, చదుర్ల శ్రీనివాస్,చిమట మల్లయ్య, రవి, లింగయ్య యాదవ్,మురళి యాదవ్, %దీ=బా% పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

## రాజపేట మండలతెలంగాణ ఉద్యమకారుల సంఘం ఎన్నిక



రాజపేట, అక్టోబర్ 20(నిజంచెపుతాం)

రాజాపేట మండలం లోని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఎన్నిక ఆదివారం నిర్వహించగా.అధ్యక్షుడిగా మారోజు కుమారస్వామి,ఉపాధ్యక్షుడిగా పెంట సత్యనారాయణ, కోశాధికారిగా రంగ నరేష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈకార్యక్రమంలో నాగి ర్తిరాజిరెడ్డి,రామిడ్ల నరేందర్, ఎడ్ల సత్తిరెడ్డి,పోచయ్య, నీల బిక్షపతి,ఆకి రెడ్డి నర్సింహులు, కాకల్లా ఉపేందర్, మంచాల ప్రభు,సందిలా భాస్కర్,జెల్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్యు ఆవిర్భావం చారిత్రక అనివార్యత..

**పిడిఎస్యు విద్యార్థులు విప్లవ సమాజానికి పునాదులు..... ప్రొఫెసర్ ఖాసీం**

**సామాజిక స్పృహ కు ప్రతీక పిడిఎస్యు...... సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్...**




సంక్షోభంలో ఉన్న సమాజంలో కదలిక తెచ్చే ప్రధాన భూమిక బుద్ధి జీవుల పైనే ఉంటుందని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అర్థ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కె ఆర్ఆర్ పి డి ఎస్ యు పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. ఆధునిక సమాజంలో విప్లవాలకు ఫ్రెంచ్ విప్లవం నాంది పలికిందన్నారు విద్యార్థులు ప్రపంచ చరిత్రలను అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు జర్మనీలో మధ్యతరగతిలో పుట్టిన మావో భూస్వామ్య పెట్టుబడిదారీ విధానాలపై పోరాడ రనీ స్థూలంగా వందేళ్ళ ప్రపంచ చరిత్రను సూక్ష్మంగా అధ్యయనం చేశారని చెప్పారు... కదిలేందుకు కాళ్లు లేకపోయినా సంక్షోభంలో ఉన్న సమాజానికి సంభాషణగా మారిన ప్రొఫెసర్ సాయిబాబా పోరాట స్ఫూర్తిని ఉన్నతమైనదని కొనియాడారు ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చే హామీలు నాణ్యమైన విద్య ఉద్యోగం అమలు చేయకుండా సమాజాన్ని సంక్షోభంలో పడేసినప్పుడు సాయిబాబా “నేను చావును నిరాకరిస్తున్నాను “అని రాసిన కవిత నినాదం నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ నేటి ప్రధాని మోడీలను భయభ్రాంతులకు గురి చేసిందన్నారు.. మధ్య భారత దేశంలో ఆదివాసి కాళ్ళ కింద ఉన్న ఖనిజ సంపదను భారత సమాజానికి దక్కకుండా పాశ్చాత్య దేశాలకు తరలిస్తున్న పాలకవర్గాలపై సాయిబాబా పోరాటం చిరస్మరణీయంగా ఉంటుందన్నారు... సాయిబాబా భౌతికంగా లేకపోయినా ఆయన భావజాలం సమాజంలో బతికే ఉందన్నారు.. రష్యాలో సంక్షోభ సమయంలో కారల్ మార్క్స్ సిద్ధాంతాలు పోరాట భావజాలం కార్మిక వర్గానికి స్వర్గాన్ని చూపించిందన్నారు... బానిసత్వం నిరంకుశత్వం ఆయుధాలుగా ప్రజలను పీడిస్తున్న జార్ చక్రవర్తులపై లేనిన్ స్టాలిన్ చేసిన పోరాటాన్ని వివరించారు. ఎంత గొప్ప సిద్ధాంతమైనా ఆచరణకు నిలబడ్డప్పుడే ఫలితాన్ని ఇస్తుందన్నారు హిట్లర్ ముసోనిలా నియంతృత్వాన్ని నాటి సామ్యవాదులు బుద్ధి జీవులుగా ఎదుర్కొన్నారన్నారు సామ్యవాదం అంటే సినిమా కాదు సామ్యవాదం అంటే నిజం సినిమా అన్నారు.. తెల్ల ధరలు పోయి నల్ల ధరలు వస్తే స్వతంత్రం వచ్చినట్టు కాదని భగత్ సింగ్ అన్న మాటలు గుర్తు చేశారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన నాయకుల పోరాట స్ఫూర్తిని చెప్పారు. పాలకవర్గాలు మాదకద్రవ్యాలతో సెల్ ఫోన్లతో పాశ్చాత్య సంస్కృతితో యువతను బానిసలుగా మారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 1974లో చారిత్రాత్మక అవసరంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆవిర్భవించింది అన్నారు కమ్యూనిస్టులు ఆంధ్ర జన సంఘం లేకపోతే ఆంధ్ర మహాసభ లేదన్నారు వారి ఉద్యమాల్ని పల్లెటూర్లలో ప్రజలను చైతన్య పరిచయాన్ని చెప్పారు పిడిఎస్యులో ఉస్మానియా యూనివర్సిటీలో ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించి విద్యార్థి విప్లవాలకు అరుణ తారగా నిలిచిన కామ్రేడ్ జార్జి రెడ్డి ఆశయాలను సాధించాలన్నారు .శ్రీ శ్రీ చరబండ రాజు విప్లవ గేయాలను స్మరించారు నూతన మానవ పరిణామ క్రమం జరగాలంటే కాగే నెత్తుటితోనే సాధ్యమవుతుందన్నారు... కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రగతిశీల ప్రజాస్వామ్య భావజాలానికి పురుడు పోసిందన్నారు. నాటి పూర్వ విద్యార్థులు రాయపూడి చిన్ని, గౌరీ శంకర్ తో పాటు వారికి ప్రోత్సహించిన కరెంటు రామిరెడ్డి నిబద్ధత అభినందనీయమన్నారు వారి స్ఫూర్తి.. నేటి తరం ప్రగతిశీల విద్యార్థి సంఘం ముందుకు తీసుకెళ్లాలి అన్నారు మరో వక్త కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ నాటిపిడిఎస్ విద్యార్థి సంఘం గోడల మీద రాతలే జ్ఞాన నాడులుగా పనిచేశాయి అన్నారు నాడు కే ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో గతించిన కాలం నడిపించే కాలానికి బాట వేసిందన్నారు

ప్రగతిశీల భావజాలంతో కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులుగా గ్రామాల్లో వెళ్లి ప్రజలను చైతన్యపరిచామన్నారు.. కళాశాలలో చదివిన పిడిఎస్యు విద్యార్థులే తెలంగాణ రాష్ట్రం సాధనలో ప్రధాన భూమిక పోషించారన్నారు. హైదరాబాదులో 24న జరిగే పి డి ఎస్ యు అర్థ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలన్నారు ఈ సందర్భంగా అమరులైన పూర్వ విద్యార్థులకు నివాళు లర్పించారు. కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల పీడియస్ యు విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షులు పూర్వ విద్యార్థి రాయపూడి చిన్ని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వల్లూరి రామిరెడ్డి కే బాబురావు, కాకి భాస్కర్ ధర్మార్జున్ పందిరి నాగిరెడ్డి గంధం బంగారు ఒక వంతుల నాగార్జున ముతవరపు పాండురంగారావు పార సీతయ్య రాజేష్ పెదనాటి వెంకటేశ్వరరావు డియర్ స్వామి ఉప్పుల యుగంధర్ రెడ్డి ముప్పాని కృష్ణారెడ్డి రామ నరసయ్య హరికిషన్ రాఘవరెడ్డి పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సింహాద్రి చందద్రావు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కోసం రైతుల పక్షాన బి ఆర్ఎస్ నిరసన



ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన తుంగతుర్తి

తుంగతుర్తి అక్టోబర్ 20 నిజం చెపుతాం

రైతు భరోసా కోసం రైతుల పక్షాన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో నిరసన కార్యక్రమం చేపట్టింది.ఇందులో భాగంగా ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సూచనల మేరకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తాటికొండ సీతయ్య మాట్లాడుతూ...ఎకరానికి రూ. 15 వేలు రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీనిచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదని కాంగ్రెస్ తీరును ఎండగట్టారు.వానాకాలం పంట సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు ను ప్రభుత్వం ఎగ్గొట్టింద ని, అన్నారు వానాకాలం పంట సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి చెప్పడం అంటే మోసం చేయడమేనని మండిపడ్డారు. వెంటనే క్షమాపణ చెప్పి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నాయకులు గాజుల యాదగిరి, మల్లెపాక రాములు, కొండగడుపుల నాగయ్య, చింతకుంట్ల మనోజ్, వెంకటేష్, గోపగాని శ్రీను, ఉప్పలయ్య, దశరథ, గుడిపాటి వీరయ్య, పాల్గొన్నారు...

## రైతులకు రైతు భరోసా కల్పించే వరకు పోరాటం చేస్తాం...



మాజీ జెడ్పిటిసి సీనియర్ టిఆర్ఎస్ నాయకులు వీరప్రసాద్ యాదవ్

తుంగతుర్తి అక్టోబర్ 20 నిజం చెపుతాం

బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ శాసనసభ్యులు డా,, గాదరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం కాంగ్రెసు ప్రభుత్వం రైతులకు ఇవ్వవలసిన వర్షాకాల సీజన్ కు సంబధించిన రైతుభరోసా డబ్బులను ఇవ్వకుండా ఎగ్గొట్టినందుకు నిరసనగామాజీ జడ్పీటీసీ, బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దావుల వీరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో నిర్వహించారు.వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కడారి నరేష్, ఓర్సు వెంకన్న, సంపతి కిరణ్,దుబ్బాక ఎల్లంరాజు, లింగంపల్లి రవీందర్, కసనబోయిన వెంకన్న,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొట్టేపాక సైదులు, ఖమ్మంపాటి కర్ణాకర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరబోయిన పెద్దయ్య, మామిడాల రాజలింగం, తూటిపెల్లి మల్లేష్, లోడంగి లింగరాజు, భైరబోయిన వెంకన్న,మామిడి సైదులు,జోర్క చంద్రయ్య కట్టల మల్లేష్, కొమారి నాగరాజు, కనుకు నాగరాజు, మాగి పరమేశ్వర్లు, పులిచెర్ల ప్రభు కడారి యాగానందం, అరిగే నాగరాజు, సుంకరి వెంకన్న, గైగుల్ల అశోక్, జీడి ఉపేందర్, సోమన బోయిన వెంకన్న, యాకూబ్,వట్టే వెంకన్న, ఖమ్మంపాటి నరేష్, సంద పృథ్వి,అంకిరెడ్డి వెంకన్న, పాల్వాయి లింగమల్లు, ఉప్పుల లింగరాజు, ఎల్లంల శ్రీకాంత్, ఈద భరత్, ఫులిచర్ల సంపత్, కమరాజుల ప్రసాద్, బందేల పరుశు రాములు, ఆకారపు శీను, కసనబోయిన రాజు, బింగి మధు,ఆడేపు సురేష్, అంకిరెడ్డి సందీప్,మనుబోతుల నరేష్, బింగి సాయి, బోడ యాదగిరి, రావుల వెంకన్న, బిక్షం, ఖమ్మంపాటి కృష్ణయ్య, కుంబం వెంకన్న తదితులు పాల్గొన్నారు.

## పబ్లిక్ క్లబ్ ను ఫ్యామిలీ క్లబ్ గా మారుస్తా క్లబ్లో రాజకీయాలకు తావులేదు



ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి డబల్ షటిల్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి

సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 20 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట పబ్లిక్ క్లబ్ లో ఎస్ఎస్ స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసనికి దోహదపడతాయని పబ్లిక్ క్లబ్ ను ఫ్యామిలీ క్లబ్ గా మార్చి అభివృద్ధికి సహకరిస్తానని పబ్లిక్ క్లబ్ లో ఎలాంటి రాజకీయాలకు తావు లేదని క్లబ్బును ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధికి సహకరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు,పూర్వ పబ్లిక్ క్లబ్ కార్యదర్శి నూకల సుదర్శన్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కోశాధికారి కక్కిరెని శ్రీనివాస్, పబ్లిక్ క్లబ్ ఈసీ సభ్యులు పోలేబొయిన నర్సయ్య యాదవ్, గవ్వా కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి ..ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి-



కోదాడ, అక్టోబర్ 20 (నిజం చెపుతాం)

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు.ఆదివారం మునగాల మండలం భారఖత్ గూడెం,చిలుకూరు మండల కేంద్రము,కోదాడ మండలము లోని నల్లబండగూడెం,తమ్మర,అనంతగిరి మండలకేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ సన్న వడ్లకు క్వింటాల్ కు ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ఇస్తుందన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని చెప్పారు.రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవలన్నారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు,రైతులు,ఐకెపి నిర్వాహకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రైతులను దగా చేస్తుంది

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రుణమాఫీ జరిగింది–



పది సంవత్సరాలపాటు రైతుబంధు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీ దే–

రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ –

కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీ, చేతల పార్టీ కాదు–

మునగాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ ధర్నాలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్–

కోదాడ, అక్టోబర్ 20 (నిజం చెపుతాం)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయకుండా రైతులను దగా చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మండి పడ్డారు. ఆదివారం మునగాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా ఎగవేత పై మునగాల టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని విమర్శించారు. రైతులకు వానాకాలం, యాసంగి పంటలకు కలిపి పదిహేను వేల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగరు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు సుంకర అజయ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ కందిబండ సత్యనారాయణ, వల్లపు రెడ్డి రామిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలుక వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట మున్సిపాలిటీ జిల్లా కేంద్రంలోని జి వి వి గార్డెన్స్ లో జరిగిన 20వ వార్డ్ జమ్మిగడ్డ

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 20 నిజం చెపుతా%శీ% న్యూస్



మాజీ కౌన్సిలర్ కుంభం నాగరాజు తండ్రి కుంభం బుడ్డయ్య దశదిన కర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డీ సీ ఎం. ఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ ఆయన వెంట గండూరి ప్రకాష్,మున్సిపల్ కౌన్సిలర్ లింగా నాయక్,పాతర్ల పహాడ్ మాజీ సర్పంచ్ కేశబోయిన మల్లయ్య,పెద్దబోయిన జానకిరాములు,వల్లాల సైదులు యాదవ్,లింగాల సైదులు,సూపర్ సైదులు,కుంభం వెంకన్న యాదవ్,వల్లాల బుచ్చయ్య,మీర్ అక్బర్ తదితరులు ఉన్నారు.

## రైతుల ను అప్పుల పాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నేరేడుచర్ల, అక్టోబర్ 20( నిజం చెపుతాం న్యూస్):

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం నేరేడుచర్లలోని మిర్యాలగూడ కోదాడ రహదారి పైన బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ్య, మండల ప్రధాన కార్యదర్శి యల్లబోయిన లింగయ్య, రాపోలు నవీన్, పల్లెపంగ నాగరాజు, పోరెడ్డి బుచ్చిరెడ్డి, ఇంజమూరి రాములు, కోణతం శ్రీనివాస్ రెడ్డి, బొడ్డుపల్లి సుందరయ్య, జెట్టి వెంకన్న, బిక్షామ్రెడ్డి, శ్రీనునాయక్, భరత్, జక్కయ్య, చిట్యాల శ్రీను, సైదిరెడ్డి. శేఖర్, లచ్చిరెడ్డి, నాగార్జున్ బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులుకార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## హరిహరపుత్ర అయ్యప్ప స్వామి నూతనదేవాలయంలోఅన్నదానం..

అయ్యప్ప స్వామి భక్తులకు 60 రోజుల పాటు అన్నదాన కార్యక్రమం జరుగును. నూతన అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నేరేడుచర్ల అక్టోబర్ 20 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా వెలసిన హరిహర పుత్రఅయ్యప్పస్వామిదేవాలయం నందు ఈరోజు నుండి అయ్యప్ప స్వాములకు అన్నదానకార్యక్రమం నిర్వహించబడుతుందని అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.నేరేడుచర్ల పరిధిలోని అయ్యప్ప



స్వాములకు రెండు నెలల పాటు అన్నదాన కార్యక్రమం కలదు. స్వాములు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరుఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, గురు స్వాములు చిన్న పల్లి శ్రీను, ఐల శ్రీనివాస్, వేంకటేశ్వర్లు, ఎడవల్లి సత్యనారా యణ రెడ్డి, బోరింగ్ లక్ష్మారెడ్డి,యారవ సురేష్, సతీష్ ,శ్రీను, మల్లేశ్వరరావు, పొట్టు వీరస్వామి, కనకా రెడ్డి ,శ్రీకాంత్, హోటల్ స్వామి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు,

## రైతు భరోసా కోసం రైతుల పక్షాన బి ఆర్ఎస్ నిరసన



ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన పెన్ పహాడ్

పెన్ పహాడ్ అక్టోబర్ 20 నిజం చెపుతాం:

రైతు భరోసా కోసం రైతుల పక్షాన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో నిరసన కార్యక్రమం చేపట్టింది.ఇందులో భాగంగా ఆదివారం పెన్ పహాడ్ మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట మండలంలోని మాజీ సర్పంచుల ఆధ్వర్యంలో సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీష్ రెడ్డి సూచనల మేరకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు చెన్ను శ్రీనివాస్ రెడ్డి, బిట్టు నాగేశ్వరరావు, దారావత్ బిక్షం నాయక్, నాగేందర్ నాయక్, లక్ష్మణ్ రామినేని కృష్ణయ్య మాజీ సర్పంచులు మాట్లాడుతూ...ఎకరానికి రూ. 15 వేలు రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీనిచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదని కాంగ్రెస్ తీరును ఎండగట్టారు.వానాకాలం పంట సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు ను ప్రభుత్వం ఎగ్గొట్టింద ని, అన్నారు వానాకాలం పంట సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి చెప్పడం అంటే మోసం చేయడమేనని మండిపడ్డారు. వెంటనే క్షమాపణ చెప్పి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఎస్ కే రఫీ, యగడి మురళి, మీసాల లచ్చయ్య, లింగయ్య, యాకోబు, నెమ్మాది వీరబాబు, బుల్లెద్దు వినోద్, పుట్టల శ్రావణ్ ,గూడపూరి రవి, నక్కపాక నరసయ్య, ఎంపీటీసీ సీతారాములు, దొంత గాని సైదులు వివిధ గ్రామాల టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## వైకల్యం కి ఎంజీఎఫ్ ద్వారా చేయూత నిచ్చిన మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి



హుజూర్ నగర్ అక్టోబర్ 20 నిజం చెపుతాం

మూడో వార్డ్ లో ఒకే కుటుంబం లో తండ్రి కొడుకులు ఇద్దరు బ్రెయిన్ స్ట్రోక్ తో ఒకరు, పక్ష వాతం తో మరొకరు బాధ పడుతున్నా కణితి నాగ చారి,లక్ష్మణ చారి ల విషయంఎం జి ఎఫ్ నరేష్ కి తెలియచేసి సహాయం చేయవలసిందిగా వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి కోరడం జరిగింది వారికి ఎం జి ఎఫ్ పెన్షను స్కీమ్ ద్వారా ప్రతి నెల 3000/- చేయూతనిచ్చిన మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి

ఎంజీఎఫవారి బ్రాంచ్ మేనేజర్ నరేష్ కి వారి పరిస్థితి తెలియజేయగానే వారి వివరాలు తీసుకొని వారి కి పెన్షను స్కీమ్ అందేలా చూసినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ స్కీమ్ ద్వారా ఒక సంవత్సరానికి బాధితలకి ప్రతి నెల 6 వ తారీఖున 3000/- రూపాయల చొప్పున సంవత్సరానికి 36000/- రూపాయలు వారి కుటుంబానికి చేయడం జరుగుతుందికార్యక్రమం లో హుజూర్నగర్ బ్రాంచ్ మేనేజర్ నరేష్ తో పాటు వార్డ్ ప్రజలు గంజి శివ, నంద్యాల వెంకటరెడ్డి,గంగర బోయిన రాధిక, మరియు విఎస్ ఎన్ ఎన్ చార్యులు పాల్గొన్నారు

## రాంరెడ్డి వరూధిని దేవి జ్ఞాపకర్థం కాసరబాద గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం



సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 20 నిజం చెపుతాం న్యూస్

కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి లయన్స్ క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్ ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, సూర్యాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం రాంరెడ్డి వరూధినీ దేవి జ్ఞాపకార్థం లయన్స్ కంటి ఆసుపత్రి సూర్యాపేట వారి సహకారంతో సూర్యాపేట మండలంలోని కాసరబాద గ్రామంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం ద్వారా కందగట్ల గ్రామంలో ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలు వేల రూపాయలు డబ్బులు వెచ్చించి వైద్యం చేసుకోకుండా లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత సేవలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, సూర్యాపేట మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు, కాసరబాద గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతు భరోసా అమలు చేసేవరకు రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది



హుజూర్ నగర్ అక్టోబర్ 20 నిజం చెపుతాం

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన రైతు భరోసా పథకం కింద ప్రతి ఎకరాకు కారుకి 7500 రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ వానకాలం సీజన్లో ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయకుండా ఎగ్గొట్టాలని చూస్తున్న తీరుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళన లో భాగంగా హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన రైతు భరోసా పథకం కింద ఎకరాకు 7500 రూపాయలు గాని రెండు లక్షల రుణమాఫీని అమలు చేయకుండా రైతు నోట్లో మన్ను కొట్టిందని అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసాపై క్యాబినెట్ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలు తీసుకుని రైతుబంధు పథకం అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు కమిటీ రిపోర్ట్ ఇవ్వకపోగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వానకాలం రైతు భరోసా ఇవ్వలేమని రైతులను మోసం చేయడమే అన్నారు రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కపట ప్రేమ అర్థం అయిపోయింది అన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## పాడి రైతులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు





ఏలూరు అక్టోబర్ 20( నిజం పత్రిక ప్రతినిధి):పశు పోషకులను ప్రోత్సహించి వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను వృద్ధిలోకి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం పశు కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది. పశువులకు దాణ, మేత, కొనాలంటే రైతులు నగదు లేక, తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంది. వ్యవసాయంలో పంటల సాగుకు అప్పులు చేసి, పెట్టుబడి పెట్టిన అన్నదాతలకు చేతిలో డబ్బులు లేక పశువులకు దాణా అందించలేక గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ కార్డులను అందుబాటులోకి తెచ్చింది. దెందులూరు, ఏలూరు, నియోజకవర్గంలో పశు వైద్యులు, పశుసంవర్ధక శాఖ సహాయకులు, అర్హత కలిగిన పాడి రైతుల నుంచి ఆధార్, బ్యాంకు ఖాతా నకలు తీసుకుని, దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని అర్హులైన వారికి కార్డులు అందిస్తున్నారు.

ప్రయోజనాలు ఏంటంటే

సాధారణ క్రెడిట్ కార్డు మాదిరిగానే వినియోగించుకోవచ్చు. ఆన్ లైన్ ద్వారా చెల్లింపులు చేయవచ్చు. డబ్బులు అవసరమైనప్పుడు నగదు తీసుకొని వాడుకోవచ్చు. సకాలంలో పాడి పశువుల పోషణకు ఉపయోగపడతాయి. తీసుకున్న సొమ్మును 40 రోజులలోగా తిరిగి చెల్లిస్తే, ఎలాంటి వడ్డీ ఉండదు.ఆ తర్వాత చెల్లిస్తే ఏడు శాతం వడ్డీ వసూలు చేస్తారు. ఇందులో మూడు శాతం సొమ్మును ప్రభుత్వం రాయితీగా ఇస్తుంది. కార్డును సక్రమంగా వినియోగిస్తే ఎలాంటి వడ్డీ భారం లేకుండానే ఆర్థిక అవసరాలు తీర్చుకోవచ్చు. ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ద్వారా ఈ కార్డులను సద్వినియోగం చేసుకుంటే అదనంగా కూడా పశువులను కొనుగోలు చేసుకోవచ్చు.

పశు పోషకులు దరఖాస్తు చేసుకోవచ్చు

పాడి రైతులు కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక గేది ఉన్న రైతుకు రూ.30 వేలు చొప్పున గరిష్టంగా ఐదు గేదెల వరకు అర్హత ఆధారంగా ఈ కార్డులను మంజూరు చేస్తాం.స్వీకరించిన దరఖాస్తులను ఉన్నతాధికారులకు బ్యాంకు అధికారులకు పరిశీలనకు పంపిస్తున్నాం.

–లక్ష్మీరెడ్డి వెటర్నరీ సర్జన్ చాటపర్రు.

## బడిదేవర కొండ అక్రమ గ్రానైట్ లీజు లైసెన్స్ రద్దు చేయాలి



పార్వతీపురం, అక్టోబరు 20(నిజం చెపుతాం ప్రతినిధి) :


బడిదేవరకొండపై ఎం ఎస్ పి గ్రానైట్ లీజు లైసెన్స్ అక్రమం, చట్టవిరుద్ధం, పర్యావరణ వ్యతిరేకం. రాష్ట్ర ప్రభుత్వం లీజు లైసెన్స్ రద్దు చేయాలని ఆదివారం పార్వతీపురం సుందరయ్య భవనంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంటు పాస్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం కృష్ణమూర్తి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదించారు. ఉమ్మడి కార్యచరణ, పోరాటం చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 2016లో ఎం ఎస్ పి గ్రానైట్స్ కంపెనీకి బడిదేవరకొండపై గ్రానైట్ చేసుకొనేందుకు లీజు లైసెన్స్ ఇచ్చింది. ప్రజాభిప్రాయ సేకరణ సభలో ప్రజలందరూ వ్యతిరేకించినా గ్రానైట్ లైసెన్స్ ఎలా ఇచ్చారు? ఇది ఆనాటి పర్యావరణ చట్ట విరుద్ధం. అన్ని విధాలా బడిదేవర కొండపై ఇచ్చిన గ్రానైట్ లైసెన్స్ అక్రమమే. కనుక ప్రభుత్వం తక్షణమే గ్రానైట్ లీజు లైసెన్స్ రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు పి శ్రీను నాయుడు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు బి నరసింగరావు ఈశ్వరరావు, సిపిఎంఎల్ లిబరేషన్ నాయకులు పి సంగం,సిపిఐ పట్టణ నాయకులు ఆర్ వి ఎస్ కుమార్, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పి రంజిత్ కుమార్, జనసేన పార్టీ పట్టణ నాయకులు పి జయ కృష్ణ, అన్నా బత్తుల దుర్గాప్రసాద్, సామాజిక కార్యకర్త చెరువుల పరిరక్షణ కమిటీ నాయకులు దాలినాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు పి సన్యాసిరావు, గిరిజన నాయకులు పి.రాము ముత్యాలు, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు రావికోన సర్పంచ్ కె రామస్వామి, లక్ష్మణరావు శంకర్రావు పాల్గొన్నారు.

## పట్టణ ప్రణాళిక విభాగం అధికారిగా డి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ



ఏలూరు అక్టోబర్ 20 ( నిజం పత్రిక ప్రతినిధి): ఏలూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం (ఏసిపి) గా డి. శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఏసీపీగా విధులు నిర్వహించిన తిరుపతిరావు విశాఖపట్నం బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన రవికుమార్ నగర పాలక సంస్థ కమిషనర్ భాను ప్రకాష్ ను మర్యాదపూర్వకంగా కలసి బొకేను అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక విభాగం అధికారి టిపిఎస్ సాంబశివరావు, సర్వేయర్లు, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు ఆయనకు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

## ఇంటర్ విద్యార్థిని మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు



బద్వేల్ ఘటనలో నిందితుడిని వెంటనే శిక్షించేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ.నేరస్తుడికి మరణ శిక్ష స్థాయి శిక్ష పడేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం.మహిళలపై అఘాయిత్యాలు చేసేవారికి ఈ శిక్ష ఒక హెచ్చరికగా ఉండాలన్న సిఎం చంద్రబాబు.

నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి) 20– అక్టోబర్

ఆంధ్రప్రదేశ్, కడప జిల్లా బద్వేల్ లో యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో తీవ్రంగా గాయపడిన ఇంటర్ విద్యార్థిని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థిని ఒక దుర్మార్గుడి దుశ్చర్యకు బలికావడంపై ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై నిన్నటి నుంచి పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి... ఎప్పటికప్పుడు ఆమెకు అందుతున్న చికిత్స గురించి, కేసు విచారణ గురించి తెలుసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ సిఎంకు వివరించారు. వేగంగా విచారణ పూర్తి చేసి, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని సిఎం ఆదేశించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడం అంటే.హంతకుడిని త్వరగా,చట్టబద్ధంగా శిక్షించడమే అని సిఎం అన్నారు. ప్రత్యేక కోర్టు లో ఫాస్ట్ ట్రాక్ విధానంలో ఈ కేసు విచారణ పూర్తి చేసి నిందితుడికి శిక్షపడేలా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఘటనలో నేరస్తుడికి మరణ శిక్ష స్థాయి శిక్ష పడేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. మహిళలు, ఆడబిడ్డలపై అఘాయిత్యాలు చేసేవారికి ఈ ఘటనలో పడే శిక్ష ఒక హెచ్చరికగా ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

## అంతర్రాష్ట్ర రహదారి కి మోక్షం కలిగేదెప్పుడో?



పెద్ద పెద్ద గోతులు, గుంతలు – నిరంతరం ట్రాఫిక్ జామ్

పార్వతీపురం, అక్టోబరు 20 (నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలో కోమట్ల పేట గ్రామం వద్ద కొమరాడ పోలీస్ స్టేషన్ కు అతి సమీపంలో పెద్ద లారీ గొయ్యి తప్పించబోయి వీలు విరిగిపోవడంతో రోడ్డు కి అడ్డంగా లారీ నిలిచిపోయింది. సుమారు 14 గంటలుగా 10 కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఒరిస్సా – ఆంధ్ర వెళ్లే వాహనాలు ఇరుక్కుపోయి ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు సంవత్సరాలుగా ఈ రహదారి పైన ఇదే పరిస్థితి నెలకొంది. మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ రోడ్డు మరమ్మత్తులు కు ప్రకటించిన 11.75 కోట్లు రూపాయలు విడుదల చేసి పార్వతీపురం నుండి కునేరు మీదుగా మూడు రాష్ట్రాలకు వెళ్లే రహదారి మార్గంలో గోతులు కప్పి వాహనదారులు కు ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుకి అడ్డంగా వీల్లు విరిగిపోయిన లారీ వద్ద లారీ డ్రైవర్లు తో కలిసి ఆదివారం నిరసన వ్యక్తం చేశారు . ఈ అంతర్రాష్ట్ర రహదారి గోతులు, గుమ్ములు జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

## ఏపీలో కొత్తగా నాలుగు లేన్ల హైవే నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 20 : ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. కేంద్రం నుంచి రాష్ట్రానికి సహకారం బాగా అందుతోంది. నిధుల కేటాయింపు దగ్గర నుంచి కొత్త ప్రాజెక్టుల వరకూ అన్నింటిలోనూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం దక్కుతోంది. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి మరో శుభవార్త అందింది. విశాఖపట్నం– అరకు మార్గంలో నాలుగు లైన్ల రహదారికి కేంద్రం పచ్చజెండా ఊపింది. విశాఖ– అరకు రూట్లో పెందుర్తి – బౌదరా మధ్య ఎన్‌హెచ్–516బి విస్తరణకు కేంద్రం ఆమోదం తెలిపింది. పెందుర్తి నుంచి కొత్తవలస, శృంగవరపుకోట మీదుగా బౌదరా వరకూ ఈ రోడ్డు ఉంది. అయితే ఈ రోడ్డును నాలుగు లైన్లకు విస్తరించాలని గతంలోనే ప్రతిపాదనలు వెళ్లాయి. భారతమాల పరియోజన కింద అనుమతులు కూడా మంజూరయ్యాయి. అయితే టెండరు ప్రక్రియ నిలిచిపోయింది. ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. రహదారుల విషయంలో సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. రాష్ట్రంలో రహదారులు, ఎయిర్‌పోర్టులు, రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసి మౌలిక వసతులు మరింత మెరుగుపరచాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే పెందుర్తి– బౌదరా నాలుగు లైన్ల రహదారి పనులకు కూడా మోక్షం లభించింది. రూ.956.21 కోట్లతో ఈ విస్తరణ పనులు చేపట్టనున్నారు. పెందుర్తి నుంచి బౌదరా వరకూ కొత్తవలస, లక్కవరపుకోట, వేపాడ, శృంగవరపుకోట మండలాల మీదుగా ఈ రోడ్డు ఉంది. అయితే విస్తరణ పనుల్లో భాగంగా చింతలపాలెం నుంచి బౌదరా వరకు 7 మీటర్ల వెడల్పు ఉన్న రోడ్డును 11 మీటర్లకు విస్తరిస్తారు. మొత్తం 40.5 కిలోమీటర్ల మేరకు రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఇందుకోసం 118 హెక్టార్ల భూమిని సేకరించాల్సి ఉంది.

## గత 5 ఏళ్ల వైసిపి పాలనలో సమస్యలతోనే ప్రజల సహజీవనం

-దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ఏలూరు అక్టోబర్ 20(నిజం పత్రిక ప్రతినిధి ): గత 5 ఏళ్లుగా జరిగిన వైసిపి అసమర్థ పాలనలో ప్రజలు నిత్యం సమస్యలతో సహ జీవనం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా వైసిపి నాయకులు తమ అవినీతి అక్రమ కార్యకలాపాలకే ప్రాధాన్యత ఇచ్చేవారని ఆరోపించారు. మంగళవారం ఉదయం దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో టిడిపి జన సేన బిజెపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, పలు సంఘాల ప్రతినిధులు, ప్రజలు, అధికారులు, సిబ్బంది దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకు రాగా, ప్రజల కష్టాలను, సమస్యలను ఆలకించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి జనసేన బిజెపి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రజలకు భరోసా లభించిందని అన్నారు. ప్రజలు నేరుగా తన దృష్టికి తెచ్చిన వ్యక్తిగత సమస్యలతో పాటు,గ్రామ స్థాయిలో సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సైతం క్షేత్ర స్థాయి నుంచి తమ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ దృష్టికి తీసుకువస్తున్నారని, వాటిని సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు బొప్పన సుధా, మాగంటి మిల్లు బాబు, లావేటి శ్రీనివాస్, నంబూరి నాగరాజు, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ సహా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ



నిజం న్యూస్ (పొన్నూరు(ప్రతినిధి)20– అక్టోబర్ గన్నవరం నియోజకవర్గం

పల్లె పండుగ కార్యక్రమంలో గ్రామాలకు మహర్దశ కలుగుతుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు బాపులపాడు మండల పరిధిలో నాలుగు కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు వడ్లాణం హరిబాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రాన్ని అభివృద్ధి పథములో తీసుకు వెళ్తున్నారు అని అలాగే స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కూడా ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల రూపకల్పన, కొత్త పరిశ్రమలు తీసుకురావటం ఇలా అనేక కార్యక్రమాలు చేస్తూ ప్రజాసేవలో ముందంజలో ఉన్నారు అని పేర్కొనటం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం సమన్వయకర్త చలమ శెట్టి రమేష్ బాబు,వేములపల్లి శ్రీనివాసరావు ఆళ్ల గోపాలకృష్ణ మల్వారి సాయి కళ్యాణి పట్టా సురేష్ తదితరులు పాటు ఆయాగ్రామాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పోటీలు




లక్షల్లో నగదు బహుమతులు.. %జుజుమీ% – 2025 నోటిఫికేషన్ విడుదల

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా) అక్టోబర్ 20 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 26 జిల్లాలలోని ప్రభుత్వ పాఠశాలలలో 2024–2025 విద్యా సంవత్సరంలో 7, 10 వ తరగతి చదువుతున్న ప్రతిభా వంతులైన విద్యార్థులను గుర్తించి లక్షలాది రూపాయల నగదు బహుమతులతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని 26 జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 7,10 వ తరగతి విద్యార్థులు మాత్రమే ఈ పోటీలకు అర్హులుగా పేర్కొన్నారు. ప్రశ్నాపత్రం తెలుగు, ఆంగ్ల మాధ్యమాలలో ఉంటుంది. పరీక్ష 2 దశలలో జరుగుతుంది. ప్రిలిమ్స్ పరీక్షను ఈ ఏడాది డిసెంబర్ 29న నిర్వహిస్తారు. ప్రిలిమ్స్ పరీక్షల్లో 40 శాతం పైబడి మార్కులు పొంది, ఆన్లైన్ పరీక్ష నియమ నిబంధనలు సక్రమంగా పాటించిన వారిని తరువాతి దశ మెయిన్స్ కు అర్హత పొందుతారు. మెయిన్స్ పరీక్ష 2025 జనవరి 1న నిర్వహిస్తారు. ఇందులో 50 శాతం పైబడి మార్కులు పొంది, ఆన్లైన్ పరీక్ష నియమ నిబంధనలు సక్రమంగా పాటించిన వారిని మాత్రమే బహుమతుల ఎంపిక కొరకు పరిగణనలోనికి తీసుకుంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అకడమిక్ క్యాలెండరు 2024–2025 ను అనుసరించి డిసెంబర్ 2024 వరకు గల గణితం, సైన్స్ , సోషల్ సిలబస్ పై 80 శాతం ప్రశ్నలు, జికె, ఐక్యూ లపై 20 శాతం ప్రశ్నలు ఉంటాయి.

ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు 60 ప్రశ్నలతో 100 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష నిడివి 60 నిమిషాలు ఉంటుంది. విద్యార్థులు తమ ఇంటి వద్ద నుండే మొబైల్ లో ఈ పరీక్ష రాయవచ్చు. ఆసక్తి గల విద్యార్థులు 15.10.2024 నుండి 14.11.2024 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చును. రిజిస్ట్రేషన్ ఉచితం..ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు... %https://educationalepiphany.org/eemt2025/registrations2025.php% లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

బహుమతులు వివరాలు..రాష్ట్ర స్థాయిలో 10వ తరగతిలో ప్రథమ స్థానం వచ్చిన వారికి రూ.30వేలు... ద్వితీయ స్థానం వచ్చిన వారికి రూ. 25వేలు,... తృతీయ స్థానం వచ్చిన వారికి రూ. 20వేలు అందిస్తారు. 7వ తరగతి విద్యార్థుల్లో ప్రథమ స్థానం వచ్చిన వారికి రూ.20వేలు,.... ద్వితీయ బహుమతిగా రూ.15వేలు, తృతీయ బహుమతిగా రూ.10వేలు అందిస్తారు. జిల్లా స్థాయిలో 10 వ తరగతి విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.8వేలు, ద్వితీయ బహుమతిగా రూ.6వేలు, తృతీయ బహుమతిగా రూ.4వేలు అందిస్తారు...%జుజుమీ% 2025 కు సంబంధించిన మరింత సమాచారం %౮% సందేహ నివృత్తి కొరకు....9573139996/ 9666747996/ 6303293502 నంబర్ లు సంప్రదించాలి...%ఒఒ,వంబఝ– ౯అశీఖఖశ్రీఏజూజుజూఝఅ.శీతీ%్ర వెబ్సైటు సందర్శించాలని సూచించారు.

## పాడి రైతులకు అండగా డివిసి అభయహస్తం ఎమ్మెల్యే ధూళిపాళ్ళ





నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)20- అక్టోబర్

గుంటూరు జిల్లా, చింతలపూడి గ్రామంలో పాడి రైతు సాయిన వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందారు. సాయి వెంకటేశ్వరరావు ఎంపీడబ్ల్యూఎస్ సభ్యుడు కావడంతో ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను ఆదుకునే నిమిత్తం సంగం డెయిరీ వారి డివిసి అభయ హస్తం ద్వారా వెంకటేశ్వరరావు భార్యకు రూ.50 వేల చెక్కును సాయన వెంకట సుబ్బమ్మ కు పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అందించారు.

## "పల్లె పండుగ" వారోత్సవాలు



గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా "పల్లె పండుగ".

ధృడ సంకల్పంతో గ్రామాల ప్రగతికి బాటలు...

అక్టోబర్ 14 నుండి 20 వరకు "పల్లె పండుగ" వారోత్సవాలు

తూర్పుగోదావరి జిల్లా( అనపర్తి) అక్టోబర్ 20 నిజం చెబుతాం న్యూస్

అనపర్తి నియోజకవర్గానికి సంబంధించి దాదాపుగా 14 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లుకు శంకుస్థాపనలు.అనపర్తి మండలానికి సంబంధించి 3.33 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు"పల్లె పండుగ" వారోత్సవాలు పురస్కరించుకొని ఈరోజు అనపర్తి మండలం పులగుర్త,కుతుకులూరు, పొలమూరు గ్రామాలలో సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ నాయకులు,అనపర్తి మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్వకేట్ విజయ్ కి మోడరన్ ఫౌండేషన్ న్యాయ సుదర్శన పురస్కారం అందజేసిన జి. వి. రావు



ఉ వ ం ్మ డ ి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) అక్టోబర్ 20..!నిజం చెపుతాం న్యూస్..

కాకినాడలో ఆదిత్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో యుపిఈఐఎఫ్ సభ్యుడు,స్టేట్ లీగల్ అడ్వైజర్ మతుకుమిల్లి విజయ్ ని విజయోత్సవం పేరిట ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జి. వి. రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రావు అడ్వకేట్ విజయ్ కి మోడరన్ ఫౌండేషన్ తరపున న్యాయ సుదర్శన పురస్కారం అందజేసారు. ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ...జి. ఓ. నెంబర్ 24 ను ఇటీవల గౌరవ హైకోర్టు రద్దు చేసిన సంగతి అందరికీ విధితమే అని , ఈ విజయానికి ప్రధాన పాత్ర పోషించిన విజయ్ ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఈ రోజు అడ్వకేట్ విజయ్ కి విద్యావేత్త శేషారెడ్డి ఘన సత్కారం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.

## కాన్సర్ పై అవగాహనకు 5కె రన్ ర్యాలీ ప్రారంభించిన మంత్రి దుర్గేష్



తూర్పుగోదావరి జిల్లా (రాజమండ్రి)అక్టోబర్ 20..నిజం చెపుతాం న్యూస్..

క్యాన్సర్ నివారణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు రాజమహేంద్రవరంలో చారిత్రాత్మకంగా 5 కే రన్ నిర్వహించడం సంతోషంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.ఆదివారం ఉదయం జీఎస్ఎల్ కాలేజీ ఆఫ్ ఫిజియోథెరఫీ ఆధ్వర్యంలో 5కే రన్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి దుర్గేష్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిఎస్ఎల్ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో ప్రజలకు అవసరమైన అంశంపై 5కే రన్ నిర్వహించడం వారి సామాజిక బాధ్యతకు నిదర్శనమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. క్యాన్సర్ నివారణ కోసం, క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు తెలియజేసే విధంగా 5కే రన్ కార్యక్రమం కొనసాగిందన్నారు. జీఎస్ఎల్ యాజమాన్యం తరపున డా.గన్ని భాస్కరరావు తమ హాస్పిటల్ ద్వారా క్యాన్సర్ పై ఎప్పటికప్పుడు ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విజయవంతంగా నిర్వహించారన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ విషయంలో మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం మంచి నిర్ణయం అన్నారు. ఈ సందర్భంగా 5కే రన్ కార్యక్రమంలో పాల్గొన్న యువ డాక్టర్లకి మంత్రి దుర్గేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించిందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. కార్యక్రమంలో జీఎస్ఎల్ కాలేజీ చైర్మన్ డా.గన్ని భాస్కరరావు , డాక్టర్లు హరికృష్ణ, తరుణ్, ఇతర యువ డాక్టర్లు అధికారులు, కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.

## సింగంపల్లి లో సి.పి. రెడ్డి నగర్ వాసులకు మౌలిక వసతులు కల్పించాలి: కర్నాకుల




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 20 :ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, రంగంపేట మండలం, సింగంపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం(%ూ్రా=జూ%) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీ.పీ .రెడ్డి ( చంద్ర పుల్లారెడ్డి) నగర్ కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలకు పట్టాల మంజూరు చేసి, సి.సి రోడ్లు, డ్రైనేజీలు, వ్యక్తిగత మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఇల్లు లేని నిరుపేదలు సింగంపల్లి గ్రామం సి.పి రెడ్డి నగర్ లో ఇల్లు కట్టుకుని జీవిస్తున్నారు. వీరికి రోడ్లు డ్రైనేజీ వంటి సౌకర్యాలు లేక వర్షం వస్తే కాలనీ నీటి తో మునిగి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాలనీలో చాలామందికి విద్యుత్ సౌకర్యం లేక, వ్యక్తిగత మరుగుదొడ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కూటమి ప్రభుత్వం జోక్యం చేసుకొని సి.పి రెడ్డి నగర్ వాసులకు నివాస పట్టాలు మంజూరు చేసి, పక్కా ఇల్లు నిర్మించి, రోడ్లు, డ్రైనేజీ, వ్యక్తిగత మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు మడికి సత్యం, ఎల్లే సత్తిబాబు, పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య కన్వీనర్ బొచ్చ యేసు, ఏఐఎఫ్టియు నాయకులు బి శ్రీనివాస్, సోమరాజు, అశోక్, ఏపీ ఆర్ సి ఎస్ గ్రామ సంఘం నాయకులు చెక్క సత్తిబాబు, ఎం గోవిందు, తలుపులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కలప స్మగ్లర్లకు కాసుల వర్షం కురిపిస్తున్న కాలువ గట్లపై చెట్లు



– – – పోలవరం, పుష్కర కాలువ గట్ల పై ఉన్న చెట్లు నరికివేత

– – –చోద్యం చూస్తున్న ఇరిగేషన్, అటవీ శాఖ అధికారులు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 20 : ప్రాజెక్టు కాలువ గట్లు పై అక్రమ కలప వ్యాపారస్తుల కన్ను పడింది... ఏపుగా ఎదిగి ఉన్న చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికేస్తున్నారు... గుట్టు చప్పుడు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు... నరికిన చెట్లు కాలువ గట్టుపైనే గుట్టలుగా పెడుతున్నారంటే అక్రమ వ్యాపారస్తులు ఎంత దర్జాగా వ్యాపారం చేస్తున్నారని అర్థం అవుతుంది.. అయితే కాలువ గట్లపై చెట్లు నరకకూడదని, కచ్చితంగా కేసులు నమోదు చేస్తామని అధికారులు చెబుతున్నా, సంబందించిన శాఖల అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. గోకవరం, కోరుకొండ మండలాల మధ్యలో పోలవరం, పుష్కర కాలువలు ఉన్నాయి. కోరుకొండ మండలం గరగలంపాలెం గ్రామ సమీపంలో పోలవరం, పుష్కర కాలువల గట్లపై ఉన్న చెట్లను నరికేస్తున్నారు. వివిధ రకాల మారుజాతి చెట్లు ఉన్న ఈ ప్రాంతంలో కలప వ్యాపారస్తులకు కాసులు వర్షం కురిపిస్తుంది. ఎందుకంటే గరగలం పాలెం ప్రక్కన ఉన్న పోలవరం కాలువ గట్టు వెంబడి పాత నేలకోట వరకు వెళ్లవచ్చు. ఈ దారిలో సాధారణంగా ఎవరూ ప్రయాణించరు. కేవలం ట్రాక్టర్లు మాత్రమే వెళ్లడానికి అనుకూలంగా ఉంటుంది. ఇటువైపు ఎవరైనా ప్రయాణిస్తే ఇబ్బందులు పడాల్సిందే. దీనిని అవకాశంగా చూసుకొని కొందరు కలప స్మగ్లర్లు కాలువ గట్లపై ఉన్న చెట్లను యదేచ్ఛగా నరికేస్తున్నారు. పట్టించుకునే వారు లేక, పట్టుకునేవారు ఎదురుపడక ట్రాక్టర్ల పై కలపను దర్జాగా తరలించుకు పోతున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులు కచ్చితంగా దృష్టి సారించాల్సి ఉంది. ఒకపక్క ప్రభుత్వం చెట్లను పెంచండి అని భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తుంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పచ్చదనంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి గ్రామాలలోనూ, ప్రధాన రోడ్డు ప్రక్కన మొక్కలు నాటాలని పదేపదే సూచిస్తున్నారు. కానీ కాలువ గట్లపై ఉన్న చెట్లను నరికేస్తుంటే ఇక్కడ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించి, కలప నరికిన వారిపై ఖచ్చితంగా కేసులు నమోదు చేయాల్సి ఉంది. ఈ విషయంపై పోలవరం ప్రాజెక్టు అధికారులను అడగగా, గతంలో ఇదేవిధంగా ఒకసారి జరిగితే పట్టుకుని కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ విషయంపై అటవీశాఖ అధికారిని అడగగా, ఏ ప్రాంతంలో చెట్లయినా నరక కూడదని, అటువంటి వారిని పట్టుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## ఏ దారకొండ పంచాయితీలో పల్లె పండుగ అనే కార్యక్రమం



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలంఅల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 20

అల్లూరి జిల్లా జి. కె. వీధి మండలం ఏ. దారకొండ గ్రామపంచాయతీ పెబ్బంపల్లి గ్రామంలో సర్పంచ్ శ్రీమతి. ముర్ల. సత్యవతి శారథ్యంలో పల్లెపండుగ నిర్వహించడం జరిగింది. ఈ పలేపండుగ ఉదేశింసించి వైస్ సర్పంచ్ ముర్ల. చంటిబాబు మాట్లాడుతూ మన రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ క ళ్యాణ్ గారు ప్రతి పంచాయతీ లో ఉపాధిహామీ పథకం లో భాగంగా పల్లెలలో మంచి పండగ వతరణం చేయాలని ముఖ్యద్దేశం అలాగే మన గ్రామాలలో ప్రతి కుటుంబానికి 100రోజులు పని కల్పించాలని పెళ్లి అయినా కొత్త కుటుంబాలకు కొత్త జాబ్ కార్డు లు ఇపించాలని రైతుకు ఉపయోగపడే పనులు గుర్తించాలి,ఈ యొక్క పల్లెపండుగ కార్యక్రమం లో ఉపాధిహామీ జె. ఈ అప్పలనాయుడు, టి ఏ. సింహాచలం, పీల్డ్ అసిస్టెంట్ ఎం. శాంతి వెలుగు మండల సి సి సచివాలయం సిబ్బంది వెల్పర్ శ్రీను ఇంజనీరింగ్ కోటికిరణ్ వార్డుభ్యులు కొండబాబు కృష్ణ, కాసులమ్మ మరియు భూమి యొక్క రైతు కృష్ణ పంచాయతీ నుండి వచ్చిన గ్రామస్తులు పాల్గొన్నారు పల్లెపండుగ అనే కార్యక్రమం చాలా విజయవంతంగా నిర్వహించడం జరిగింది

## ఊడలమర్రి గ్రామంలో మంచినీటి సమస్య వలన ఇబ్బందులు...,



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 20, సీలేరు: జీకే వీధి మండలం గుమ్మి రేవుల పంచాయతీకి చెందిన ఊడలమర్రి గ్రామంలో మంచినీటి కుండి (ట్యాంక్ ) క్రింద బాగాన్న రంధ్రంగా ఏర్పడి నీరు నిలువ ఉండకపోవడం వలన మా గ్రామంలో మంచి నీరుకు చాలా రోజుల నుంచి ఇబ్బందులకు గురవుతున్నామని పలుమార్లు సచివాలయం సిబ్బందిని, స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా మా సమస్యలు చెప్పిన, చూస్తాం చేస్తాం అంటూ కాలయాపన చేస్తున్నారు. ప్రభుత్వం వారు మా బాధలు అర్థం చేసుకొని తక్షణమే మంచినీటి సమస్య తీర్చగలరని మా గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నాం.

## దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోఆదివాసీ అర్చకులకు పూజా సామాగ్రి పంపినీ





నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 20

గూడెం కొత్త వీధి న్యూస్ డి వి డి ప్రసాద్ ధార్మిక సంస్థల సేవ ప్రతినిధి ఆధ్వర్యంలో ప్రతి నెల నెల పూజా సామాగ్రి అందిస్తున్న మాదిరిగా

కార్తిక మాసం పోరస్కరించుకొని

దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారు పూజా సామాగ్రి అందించినందుకు అర్చక సంఘ ఆయక్షులు శ్రీ బాలరామ్ గారు ధన్యవాదములు తెలియ జేశారు ఈ కార్యక్రమానికి అతిధిగా కంకిపాటి గిరి బాబు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సేవ ప్రతి నిది విచ్చేసి ధాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ మన దేవీ దేవతల ఆలయాలకు మైక్ సెట్స్ శ్రావన కార్తీక మాశాలలో పూజా సామాగ్రి ఏ ఆలయం లేని గ్రామాలు ఆలయాలు నిర్మించుకొన్నట్లు అయితే దేవీ దేవత విగ్రహాలు విద్యార్థులకు నోట్ బుక్స్ అందిస్తూ ఆదివాసీ ప్రాంతానికి సేవ చేస్తుందని రానున్న రోజుల్లో మరిన్ని ఆలయాలకు మైక్ సెట్స్ అందిస్తామని సంకాడ పంచాయితీ కుమ్మరపల్లి గ్రామంలో అసంపూర్తిగా వున్న అభయ ఆంజనేయ ఆలయాన్ని సంపూర్తి చేసేందుకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ కట్టుబడి ఉందని దానికి నిధులు సంస్థ ఏర్పాటు చేస్తుందని వివరించారు ఈ కార్యక్రమానికి దుచ్చరి కృష్ణం రాజు మోదకొండమ్మతల్లి అర్చక సమైక్య సంఘ సభ్యులుకొర్ర బలరాం ఆదివాసి అర్చక సంఘ ప్రెసిడెంట్ జర్త రాజబాబు ఉపాధ్యక్షులు సడ్డ వెంకటరమణ సెక్రెటరీ గబులంగి చిన్నబ్బాయి.. రామగడ్డ పెద్దలు మన సాగు మహిళామూర్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తండ్రి విజయంలో కూతురి పాత్ర

**తన తండ్రి దూళిపాళ్ళ విజయంలో ఆయన ముద్దుల కూతురు, చిన్నమ్మాయి, మా అమ్మాయి దూళిపాళ్ళ వైదీప్తి ముఖ్యపాత్ర పోషించారు అనడం లో ఎటువంటి సందేహం లేదు..**



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి ) 20ుఅక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు ప్రగతి కోసం..మన రాష్ట్ర భవిష్యత్తు కోసం, మార్పు కోసం, మన కోసం, మన బిడ్డల భవిష్యత్తు కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఓటు వేయండి అని, మీ చేతిలోని ఓటు అనే ఆయుధంతోఐదేళ్ల అరాచక పాలనకు అంతం పలకండి, దుష్ట పాలనను తరిమికొట్టి మన రాష్ట్ర సంక్షేమానికి బాటలు వేయండి అని ఇంటింటికి, ఊరు, వాడ తిరిగి తన తండ్రి శ్రీ దూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారి విజయంలో ముఖ్య పాత్ర పోషించిన మా చెల్లెలు ధూళిపాళ్ళ వైదీప్తి కి పొన్నూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు జనసైనికుల తరుపున హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని కోరుకుంటున్నాము..

ఇట్లు మీ ఎపోకల సుధాకర్

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## కరెంట్ షాక్ కొట్టిన రైతు ను ప్రాణ పాయ స్థితి నుండి కాపాడిన 108 సిబ్బంది

నర్సంపేట టౌన్ రిపోర్టర్ అక్టోబర్ 20(నిజం న్యూస్ )కొత్తగూడ మండలం ఓటాయి తండ కు చెందిన బానోత్ వాస్య పని నిమిత్తం వారి పోలం దగ్గరికి వెళ్లి మోటార్ వేసే ప్రాంతం లో విద్యుత్ తీగ లు తగలడం తో అతని తొడ భాగం మరియు వీపు భాగం 12 శాతం కాలడం తో తీవ్ర మంట కు గురి కావడం తో దగ్గర ఉన్న వారు 108 కి కాల్ చేయగానే వెంటనే స్పంధించిన సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి అంబులెన్సు లో ఈ ఎం టి దస్రు ప్రథమ చికిత్స చేసి ఆక్సిజన్ అందించుకుంటూ పైలట్ గోవర్ధన్ సమయస్ఫూర్తి గ వ్యవహారించి దగ్గర లో ఉన్న పి హెచ్ సి కి తరలించారు.ప్రాణ పాయ స్థితి నుంచి కాపాడిన పైలట్ గోవర్ధన్ ను ఈ ఎం టి దస్రు ను హాస్పిటల్ సిబ్బంది అభినంది చారు.

## ఆశ్రమ పాఠశాలలో దోమల మందు పిచికారీ చేపించిన హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్



ఏటూరునాగారం(ములుగు) కన్నాయిగూడెం అక్టోబర్20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: కన్నాయిగూడెం మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఆదివారం రోజున ప్రాథమిక వైద్యశాల హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ దోమల మందు పిచికారీ చేపించారు. హాస్టల్ లో విద్యార్థుల సామర్థ్యం ఎక్కువగా ఉన్నందున దోమల పెరుగుదల ఎక్కువగా ఉంటుందని కనుక అనారోగ్య బారిన పడకుండా ఉండాలనే ముందస్తు జాగ్రత్తగా దోమల మందు పిచికారీ చెపిస్తున్నట్లు అన్నారు.విద్యార్థులు అందరు పరి శుభ్రమైన వాతావరణంలో ఉండాలని కోరారు.

## గోదావరిఖని:గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకుల అరెస్ట్

### - సీఐ ఇంద్రసేనారెడ్డి



రామగుండం అక్టోబర్ 20 (నిజం చెపుతాం) న్యూస్.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డ్రగ్ నిర్మూలన కార్యక్రమాన్ని చేపడుతున్నది.చేపట్టి నిర్మూలన కార్యక్రమానికి అనుగుణంగా పోలీసు వ్యవస్థను సన్నద్ధం చేస్తున్న క్రమంలో... గోదావరిఖని పట్టణంలో గంజాయి మరియు డ్రగ్స్ అనేవి లేకుండా చేయాలని కృత నిశ్చయంతో,గోదావరిఖని పోలీస్ లు, బాగా..పనిచేస్తున్నారు. దానిలో భాగంగానే ఇప్పటివరకు (3) గంజాయి కేసులు పెట్టి 24 మంది గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి, జైలుకు పంపడం జరిగింది.వారి దగ్గర నుండి 16 కిలోల గంజాయిని పట్టుకోవడం జరిగింది. అదేవిధంగా..గంజాయి తాగుతున్న 43 మది యువకులను గుర్తించి వారి తల్లిదండ్రుల సమక్షంలో, కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఇలా చేస్తున్న క్రమంలో తేదీ:19.10.2024 రోజున పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో ఇద్దరు యువకులు బైక్ పైన వచ్చి మిలీనియం కోటర్స్ ఏరియాలో..చెట్ల మధ్యలో రాత్రి 9 గంటల సమయంలో సిగరెట్ తాగుతూ..అందులో గంజాయి పెట్టి త్రాగుతున్నారాగుతున్నారని,గమనించి వారిని పట్టుకోవడం జరిగింది. వారి దగ్గర నుండి 80 గ్రాముల గంజాయిని, బైక్,రెండు సెల్ ఫోన్లను సీజ్ చేయడం జరిగింది.వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా అందులో ఒక వ్యక్తి హైదరాబాద్ బాలానగర్ లోని ఒక వ్యక్తి దగ్గర 250 గ్రాముల,గంజాయిని తీసుకొచ్చినాడని దానిలో నుండి ఇద్దరు వ్యక్తులు కలిసి డే బై డే తాగుతున్నారని ఒప్పుకున్నారు.వీరి పైన కేసు నమోదు చేసి,జైలుకు పంపడం జరిగింది.వీరు ఎవరికి అమ్మినారు ఎక్కడి నుంచి తీసుకొచ్చినారు అనే దాని పైన విచారణ కొనసాగుతున్నది.వీరికి తప్పనిసరిగా శిక్షపడే విధంగా చర్యలు తీసుకుంటాము. అందరికీ పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి...ఎవరైనా గంజాయి తీసుకొచ్చనా,అమ్మినా,కొని త్రాగినా...వారి పైన చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తెలియజేస్తున్నాము. గతంలో మాదిరిగా కౌన్సిలింగ్ లాంటి ఇవ్వడం ఉండదు,నేరుగా కేసులు నమోదు చేసి,వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తల్లిదండ్రులు,పెద్దలు మీ పిల్లల యొక్క ప్రవర్తన పైన,వారి నడవడిక పైన శ్రద్ధ వహించాలని వారు చేస్తున్న కార్యక్రమాలు అనుమానంగా ఉంటే తప్పనిసరిగా మందలించాలని, అవసరమైతే పోలీసు కు సమాచారం ఇవ్వాలని, తెలియజేస్తున్నాము. పోలీసులకు అందరు సహకరించి,మన ప్రాంతంలో డ్రగ్స్ రహిత,గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడా అన్నికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## వికాలంగుడికి అండగా గంగరబోయిన రఘు



కురవి,నిజంచెపుతాం,అక్టోబర్, 20: కురవి మండలం రాజోలు గ్రామానికి చెందిన నల్ల వీరభద్రం వెంకటమ్మ దంపతుల కుమారుడు నరేష్ (34) పుట్టక తో వికలాంగుడు కాగా ఎన్ని వైద్యుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయింది.,ఇటీవల సౌధి లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అక్కడే జీవనం సాగిస్తూ గణపతి లడ్డు వేలం పాట లో వచ్చిన కొంత నగదును వృధా ఖర్చు చెయ్యకుండా ఎవరైతే ఆపదలో ఉంటారో వారికి సహాయం చెయ్యాలనీ నిర్ణయించుకొని కురవి కి చెందిన యువకుడు ఇన్స్టగ్రామ్ రఘు నీ సంప్రదించి అంగవైకల్యంతో బాధ పడుతున్న అతనికి వీల్ చైర్ అందించడం జరిగింది.ఈ వీల్ చైర్ అందించిన రఘుకు తల్లితండ్రులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గూడూరు సంతోష్,యాకన్న,బండారి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# ఆందులకు ఆపద్బాంధవుడు ములుగు జిల్లా బిఆర్ఎస్ నాయకుడు జంపన్న

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:కంటికే వెలుగు చూపించడం ఏంటని అనుకుంటున్నారా అవును మీరు చదువుతున్నది నిజమే మన శరీరంలో ఉన్న అవయవాలలో కాలు విరిగిన చెయ్యి లేకున్నా మనిషి జీవనం సాగిస్తూ ఉండవచ్చు కానీ కంటి చూపు లేకపోతే రాత్రి పగలు అనే తేడా కూడా తెలియని పరిస్థితి ఎంత నరకమో కంటి చూపు లేక బాధపడుతున్న వృద్ధులను గాని ప్రమాదంలో కోల్పోయిన వారిని కానీ కదిలిస్తే తెలుస్తుంది. పేద వృద్ధుల బాధను తెలుసుకున్న భూక్య జంపన్న ట్రస్ట్ ఫౌండర్ జంపన్న ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న వారిని మీకంటూ నేను ఉన్నాను అంటూ తన పెద్ద మనసుతో ఒక చిన్న ఆలోచనతో వృద్ధుల కళ్ళలో ఆనందాన్ని చూస్తున్నాడుభూక్య జంపన్న ములుగు బిఆర్ఎస్ నియోజకవర్గ జిల్లా నాయకుడు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం.వైద్య ,శిబిరానికి 425 మంది వృద్ధులు,మహిళలు హాజరు కావడం జరిగింది..ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సాగిన వైద్య శిబిరం..జిల్లా వ్యాప్తంగా వైద్య శిబిరానికి విశేష స్పందన,ఈ కార్యక్రమానికి అతిధిగా విచ్చేసిన బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ,నిరుపేదల బతుకుల్లో మార్పులు తీసుకురావడం కోసం అహర్నిశలు కృషి చేస్తూ , నిరంతరం జనంతోనే ఉంటూ జనం మధ్యలో తిరుగుతూ జనంసమస్యలుతెలుసుకుంటూ జనమే ఊపిరిగా బతుకుతూ వారి సంక్షేమం అభివృద్ధి కోసం భూక్య జంపన్న నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారు, ఈ క్రమంలో భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా కంటి వైద్య శిబిరానికి జిల్లా వ్యాప్తంగా అశేష జనవాహిని తరలివచ్చింది. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని పత్తిపల్లి రోడ్డు సమీపంలో ఉన్న భూక్య జంపన్న ఆఫీస్ లో భూక్య జంపన్న ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రి సహకారంతో మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించారు, దీనికి ములుగు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున వైద్య శిబిరానికి హాజరయ్యారు, డాక్టర్ ప్రణయ్ నేతృత్వంలోని డాక్టర్ల బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు.వైద్య శిబిరానికి 425 మంది హాజరు.ఆదివారం భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా వైద్య కంటి శిబిరానికి జిల్లా వ్యాప్తంగా 425 మంది వృద్ధులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ క్రమంలో డాక్టర్ల బృందం ఉదయం నుంచి వచ్చినటువంటి ప్రతి వ్యక్తికి బిపి, షుగర్ , కంటి పరీక్షలు నిర్వహించారు.425 మంది వ్యక్తులకు కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి ఉన్నటువంటి సమస్యలను గుర్తించి 104 మందికి ఆపరేషన్ నిమిత్తం భూక్య ఆధ్వర్యంలో ఉచితంగా హైదరాబాదుకు తరలించి ఆపరేషన్ అందించనున్నారు. వారితోపాటు మిగిలినటువంటి 345 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉన్నటువంటి సమస్యను గుర్తించి తగిన మందులను అందించారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ కంటికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కంటి వైద్య శిబిరానికి అంత పెద్ద మొత్తంలో హాజరు కావడం సంతోషంగా ఉందని అన్నారు. డాక్టర్ల బృందం ప్రతి ఒక్కరిని పరిశీలించి వారికిఉన్నటువంటి సమస్యలను గుర్తించి తగిన విధంగా మందులను అందించారని తెలిపారు, భూక్య జంపన్న మాట్లాడుతూ ప్రజలకు సేవచేయడం న అదృష్టం ప్రజల కొరకు సేవకుడై వుంట అని అన్నారు.భూక్య జంపన్న వైద్య శిబిరానికి వచ్చిన దాదాపు సుమారు 600 నుండి 700 మందికి భోజన సదుపాయాలు కూడా అందించారుకార్యక్రమంలో గుండారపు రాజు, అన్నారపు నాగర్జున, బాదావత్ రాజ్ కుమార్,నాజర్, విక్రమ్ యాదవ్, శ్రీనివాస్ , సాగర్,నేరెళ్ళ శ్రీకాంత్, విరబోయినరాజేందర్,పడిదెల మహేందర్ మరియు ట్రస్ట్ సభ్యులు సుమారు 50 మంది పాల్గొన్నారు.



# మూగ జీవాల ఆపద్బాంధవులు 1962 సిబ్బంది

### - క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు..
### - నేరుగా పాడి రైతుల ఇంటి వద్దనే చికిత్స..

ఏటూరునాగారం (ములుగు) అక్టోబర్20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మానవ మనుగడ అత్యవసర ప్రమాదాలను నయం చేయడానికి ఉన్న అంబులెన్స్ సేవల మాదిరిగానే ,మూగ జీవాల ఆపదను ఆదుకునే పశు సంచార వాహన వైద్య సేవలకు గ్రామీణ ప్రాంత పాడి రైతుల పాలిట ఆపద్బాంధవులుగా నిలుస్తున్న 1962 సేవలకు అభినందనలు తెలువుతున్న రైతన్నలు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన 1962 సేవలను ఆదివారం రోజున ములుగు జిల్లా,మండలం ఉమ్మాయినగర్ గ్రామానికి చెందిన అనిల్ అనే రైతుకు ఉన్న గొర్రె ప్రసవం అయ్యే సూచనలో కనపడగా అనారోగ్య సమస్యతో ఉన్న గొర్రె పరిస్థితిని దగ్గర్లోని 1962 కి సమాచారం అందించగా హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న పశు సంచార వైద్య సిబ్బంది వైద్యులు పురిటి నొప్పులతో బాధ పడుతున్న గొర్రెకి ప్రసవం చేసి కావాల్సిన మందులు వేశారు.అప్పటికే ఆందోళనకు గురైన రైతు 1962 సిబ్బంది చేసిన ప్రసవం లో ఆరోగ్యం గా కనపడిన తల్లి,పిల్లలను చూసి ఆనందం వ్యక్తం చేసి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 1962 సిబ్బంది పారావేట్ ధనుంజయ్, హెల్పర్ శ్యామ్,క్యాప్టెన్ నవీన్ ఉన్నారు.

### నియోజక వర్గ ప్రజలు మూగ జీవాల అత్యవసర సేవలు వినియోగించుకోవాలి.

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూగ జీవాల అత్యవసర సేవలకై వైద్య సేవలు అందించాలన్న ఆలోచనతో ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున 1962 పశు సంచార వాహన వైద్య వాహనాన్ని కేటాయించారు. ఇట్టిసేవలు వినియోగించుకునే రైతులు నేరుగా 1962 కి సమాచారం అందించగా నేరుగా ఇంటి వద్దకే వచ్చి,ఆవు,గేదె,ఏద్దు,మేక,గొర్రె,పందులు,పెంపుడు కుక్కలు,పెంపకం కోళ్లు,పెంపుడు పక్షులు మొదలగు మూగ జీవాలకు,పక్షులకు కావాల్సిన వైద్యసేవలు అందిస్తారని అన్నారు.దీనికి 1962 కి సమాచారం ఇవ్వాల్సిన వారు ఉదయం7 గంటల నుండి మధ్యాహ్నం3 గంటల మధ్య సమాచారం అందించిన వారికి మాత్రమే సేవలు అందిస్తారని, ఒకవేళ అత్యవసరం గా ఉన్న చరవాని సమాచారాలకై మరో 30 నిమిషాల వరకు స్పందిస్తారని, ఆ తర్వాత 3 గంటల అనంతరం చేసిన మొదటి నుండి ఆ తర్వాత చేసిన సేవలకై మరుసటి రోజు ఉదయం 7గంటల తర్వాత ముందు రోజు చేసిన భాదితుల క్రమ సంఖ్య ఆధారంగా సేవలు అందించబడుతాయని అప్పటికి ఎవరైనా అత్యవసర సేవలకై కాల్ చేసిన వ్యక్తుల వద్దకే పశు సంచార వైద్య సేవలు అందించబడతుందని శివ కుమార్ తెలిపారు.ఈ ఉచిత పశు సంచార వైద్య సేవలు నియోజకవర్గ గ్రామీణ,పట్టణ ప్రాంత ప్రజలు వినియోగించుకోగలరని సూచించారు.



## అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేస్తున్న వాత్సల్య ఫౌండేషన్ యువకులు



రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 20, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా లక్ష్మీ నరసింహ హాస్పిటల్ లో ఓ మహిళకు ఏ బి పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరం ఉండగా, పేషంటు బంధు మిత్రులు వాత్సల్య బ్లడ్ ఫౌండేషన్ ని సంప్రదించగా వెంటనే సభ్యుడు ఎర్ర వినయ్ (ఎర్ర రాజు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు) స్పందించి జిల్లెల్ల నుండి సిరిసిల్లకు వచ్చి రాజన్న బ్లడ్ బ్యాంకులో ఏబీ పాజిటివ్ బ్లడ్ చేయడం జరిగింది. ఈ రక్త దాన కార్యక్రమం సందర్భంగా వాత్సల్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆకారపు సుధాకర్ మాట్లాడుతూ, రక్త దాత వినయ్ కి ముందుగా నా అభినందనలు, అలాగే ప్రతి ఒక్క రక్త దాతకి నా అభినందనలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి రక్తదానం చేయడం చాలా అవసరమని, రక్తదానం చేయడం అంటే ఒక నిండు ప్రాణాన్ని మనం కాపాడినట్లేనని రక్తదాత వినయ్ ఇది ఏడవ సారి రక్తదానం చేసారని, తన తండ్రి జ్ఞాపకార్థం ఎర్ర రాజు ఫౌండేషన్ స్థాపించి ఎంతో మందికి ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న వ్యక్తి వినయ్, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ధ్యేయంగా పెట్టుకున్నా మహోన్నతమైన వ్యక్తి అని వినయ్ కి కుటుంబ సభ్యులు మరి వాత్సల్య ఫౌండేషన్ సభ్యులు అందరూ అభినందనలు తెలిపారు.

## ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయ సంఘము జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



సిరిసిల్ల, అక్టోబర్ 20(నిజం చెపుతాం )సిరిసిల్ల పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శివనగర్ లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘము జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు..ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గ కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా పిట్టల దేవరాజు ప్రధాన కార్యదర్శిగా మరాఠీ పోష్ రాజ అజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఎన్నికల అధికారులు కరికె నరేందర్ మరియు మారంపల్లి రాజయ్య గారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగులో ఉన్న 5 డి. ఏ లను వెంటనే విడుదల చేయాలని,317 జిఓ ద్వారా స్థానికత కోలోయిన వారికి మల్లీ వారి స్థానిక జిల్లాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రూప్ - 1 లో జి.వో నెంబర్ 29 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బంటు బాలకిషన్, ప్యారం లక్ష్మి నారాయణ, సుల్తాన్ ఎల్లయ్య, కట్కూరి ముకేశ్, గోక యాదగిరి, బుర్కా గణేష్, రోమాల లచ్చయ్య, బాణాల శారదా, పిట్టల పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు

## జీవో 29 ని రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు న్యాయం చేయాలి




### - భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్

కొనరావుపేట, అక్టోబర్ 20, (నిజం చెపుతాం)రాజ్యాంగ విరుద్ధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రూపు 1 రీ నోటిఫికేషన్ లో భాగంగా తెచ్చిన జీవో 29 ని వెంటనే రద్దు చేయాలని, దిని వల్ల ఎస్సీ, ఎస్టీ,బీసీ లు త్రివంగ నష్ట పోతున్నారని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అత్యధిక మార్కులు వచ్చిన ఓపెన్ క్యాటగిరిలో కలపకుండా రిజర్వేషన్ కేటగిరీలో కలిపి మరో బీసీ, ఎస్సీ, ఎస్టీ కి అవకాశం లేకుండా మోసం చేస్తూ అగ్రవర్ణాల వారికి అవకాశం కల్పిస్తున్న జీవో 29 వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.జీవో 29 ని రద్దు చేయాలని గత కొన్ని రోజులుగా శాంతియుత నిరసనల దీక్షలు చేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులపై లాఠీచార్జి చేయడాన్ని భీమ్ ఆర్మీ తీవ్రంగా ఖండిస్తూ, అగ్రవర్ణ ఆదిపత్య కులాలకు అనుకూలంగా తీసుకువచ్చిన జీవో 29 ని రద్దుచేసి బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలను కాపాడాలని ఆయన కోరారు. నీళ్ళు, నియామకాల మిద నటి యువతకు ఉద్యోగాలు రావట్లేదు అనీ నిరుద్యోగ యువత అంత కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఇటువంటి నిరసన దీక్షలు చేపట్టడం దురదృష్టకరమని అన్నారు అగ్రవర్ణాల కు తొత్తుగా వ్యవహరిస్తూ, ఉద్యోగాల విషయంలో అగ్రకులాల వాళ్లే ప్రభుత్వ ఉన్నతాధికారులుగా నియమించుకునే తలంపుగా ఈ ప్రభుత్వం పనిచేస్తుంధని ఇది సరియైన కధని అన్నారు.ఈ జీవో 29 రద్దు చేయకుంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకతను కూడ గట్టుకోవాల్సి వస్తుందని, భవిష్యత్తులో ఒక ఉద్యమం రూపంలో ముందుకు వచ్చి ప్రభుత్వాన్ని గద్దె దించేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎరవెల్లి సందీప్, రాజు, దొబ్బల అరుణ్, ప్రవీణ్ ,దిలీప్, ఎగదండి సుదీర్, టేకుమల్ల అక్షయ్, బొడ్డు ప్రశాంత , సదు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్ కు 31,116/- చెక్కు విరాళం



వేములవాడ,అక్టోబర్ 20, (నిజం చెపుతాం)ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర ఆలయంలో వేములవాడ పట్టణానికి చెందిన ఉప్పల సత్యనారాయణ దంపతుల కుమారుడు ఉప్పల రాజ్ కుమార్ స్నేహ దంపతులు ఆదివారం రోజున రాజన్న ఆలయంలో కోడె ముక్కులు చెల్లించుకుని రాజన్న దర్శనం కుటుంబ సమేతంగా దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులకు ఉచిత అన్న ప్రసాదం కొరకు రాజన్న ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్ కు 31,116 చెక్కును విరాళంగా ఆలయ ఈవో కె వినోద్ రెడ్డికి అందజేశారు.

# రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం

**- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు**
**- బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు,: మరియు. ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి అదేశాల మేరకు**

మంగపేట,అక్టోబర్,20 (నిజం న్యూస్)మంగపేట మండలం లో గ%శీ%పోనిగూడెం (గ్రోమోర్ )దగ్గర రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎకరానికి రూ:15వేల రూపాయిలు రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండిస్తూ మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుదుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు హామీ ఇచ్చి ఏ ఒక్కటీ సరిగా నెరవేర్చకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందికి గురిచేస్తుందని, రైతే రాజు అనీ ఇప్పుడు నిదానాన్ని మరిచి కాంగ్రెస్ పార్టీ ఆ రైతుకు ఇవ్వవలసిన వర్షాకాల రైతు భరోసా 15వేల రూపాయలు ఎగ్గొట్టి రైతులను మోసం చేశారు అన్నారు,పెన్షన్ లో నెలకు 4వేల రూపాయిలు , వికలాంగులకు 6వేల రూపాయిలు, కల్యాణ లక్ష్మి,లక్ష రూపాయల తులం బంగారం,నిరుద్యోగ భృతి, రైతులు పండించిన పంటలకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తానని చెప్పి ఇవ్వలేదని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుదుముల లక్ష్మి నారాయణ, పిఎసిఎస్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు తాటి కృష్ణ,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుంద,పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరం సంతోష్,మాజీ మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్,మండల నాయకులు, చిట్టీమల్ల సమ్మయ్య, గాదె శ్రీనివాస్ చారి, చల్లగురుగుల తిరుపతి ,బుట్టో,ఎస్టి సెల్ మండల అధ్యక్షులు తోలెం నర్సింహరావు,పిఎసిఎస్ డైరెక్టర్, అచ్చ సత్యనారాయణ ,మాజీ మహిళ అధ్యక్షురాలు కాటూరి సుగుణ, దంతానపల్లి నరేందర్,ఇదునూరి రవీందర్, చీకుర్తి సుధాకర్, గుడిసెవ నాగేశ్వరావు, యర్రంశెట్టి రామకృష్ణ, సత్యనారాయణ , గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్ , తుక్కని శ్రీనివాస్, నూనె లింగయ్య, రావుల రమణ, యాగ్గడి అర్జున్, బాలకృష్ణ, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి,యూత్ నాయకులు, పిల్లలమర్రి



వేణు, గౌని రమేష్, ముప్పారాపు సందీప్,సుంకోజు ప్రశాంత్ , కేక్కం జగదీష్, జానపట్ల విష్ణు,ముగల రాము, కోమరం సందీప్, వంశీ, ప్రశాంత్,మధుకర్ రెడ్డి,భాస్కర్, నర్సిమూర్తి,రేస్ కుమార్, సతీష్, సోషల్ మీడియా వారియర్స్, సాంబయ్య, రాములు, మునిగాల నరేష్, తదితరులు పాలుగోన్నారు

## ఉచిత వైద్య సేవలను అందరూ... వినియోగించుకోవాలి



రామగుండం అక్టోబర్ 20 (నిజం చెపుతాం)రామగుండంఎమ్మెల్యే మక్కాన్ సింగ్ సతీమణి మనాలి ఠాకూర్,బిగ్ టీవీ ఆధ్వర్యంలో... మెగా హెల్త్ క్యాంప్రామగుండంలో ఉచిత వైద్య సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని,మనాలి ఠాకూర్ అన్నారు.ఈ మేరకు ఎన్ టీ పీసీ,పీకే రామయ్య కాలనీలో బిగ్ టీవీ ఆధ్వర్యంలో...మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.దీనికి లక్కం బిక్షపతి,సురేఖ హాస్పిటల్ సౌజన్యంతో పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ...పేద, మధ్యతరగతి తో పాటు రోజు కూలీలకు హెల్త్ క్యాంపు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు ఈ క్యాంపులో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు,ఆరోగ్య రక్షణతో పాటు,ఈ ప్రాంతంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు.అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు.ఈ మెడికల్ క్యాంపులో సుమారు 500 మందికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.డాక్టర్లు శ్రీకాంత్,శ్రీలత,అజయ్ కుమార్,అజయ్ యాదవ్,స్పందన తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆసిఫ్ పాషా,మడిపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. రామగుండం లయన్స్ క్లబ్ తో పాటు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు సహకారాన్ని అందించారు.

## గంజాయిని పట్టుకున్న గోదావరిఖని టూ టౌన్ పోలీసులు



రామగుండం అక్టోబర్20 (నిజం చెపుతాం)70 గ్రాముల, గంజాయి స్వాధీనంనిందితుల వివరాలు: 1).మొహమ్మద్ సాజిద్ బాబా,సన్నాఫ్ ఇబ్రహీం. వయస్సు.29 సంవత్సరములు, కులం.ముస్లిం, వృత్తి. అసోసియేటివ్ కాంటాక్ట్ మోడరేటర్ విప్రో కంపెనీ,ఆర్/ఓ.పవర్ హౌస్ కాలనీ, గోదావరిఖని 2).తనుగుల అమన్, సన్నాఫ్ మోహన్, వయస్సు.21 సంవత్సరములుకులం. మున్నూరుకాపు, స్టూడెంట్, ఆర్/ఓ. కాకతీయ కాలనీ.గోదావరిఖని3).ఇదినూరు అక్షయ్ సన్నాఫ్.లక్ష్మీనారాయణ (లేట్). వయస్సు.19 సం.లు,స్టూడెంట్, ఆర్/ఓ. న్యూ పోరాట్ పల్లి, ఎన్టీపీసీ,రామగుండం.వివరాలకు వెళ్ళితేఈ రోజు గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగానగర్ ఫ్లైఓవర్ వద్ద ఎస్ ఐ.ఎ. వెంకటకృష్ణ తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా..ఒక బైక్ పై ముగ్గురు వ్యక్తులు రావడం జరిగింది.వారి వాహనం ఆపి వాహనాన్ని తనిఖీ చేయగా బైకు ట్యాంకు కవర్లో గంజాయి లభించడం జరిగింది. వారిని ఇది ఎక్కడిది అని ప్రశ్నించగా వారు,వారి అలవాటులో భాగంగా అప్పుడప్పుడు గంజాయి తాగుతారని,దానిని తీసుకొని వచ్చారని తెలుపడం జరిగింది.మూడు ప్యాకెట్లలో వారి ముగ్గురికి సరిపడా గంజాయిని తీసుకురావడం జరిగింది.దాని బరువు సుమారు 70 గ్రాములు మరియు దాని విలువ సుమారు..1,750 రూపాయలు.వెంటనే గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని ఇద్దరు పంచుల సమక్షంలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. వారి వద్ద గల బైక్ నీ కూడా స్వాధీనం చేసుకోవడం జరిగింది.నిందితులను పట్టుకోవడంలో కృషిచేసిన ఎస్సై ఏ.వెంకటకృష్ణని మరియు కానిస్టేబుళ్లు కృష్ణారెడ్డి,భార్గవ్, పూర్ణచందర్ లను సీఐ ప్రసాద్ రావు మరియు గోదావరిఖని ఎసిపి మడత రమేష్,అభినందించడం జరిగింది.

## రామగుండం: కాంగ్రెస్ పార్టీ నాయకుల ముఖ్య సమావేశం



రామగుండం అక్టోబర్ 20 (నిజం చెపుతా%శీ%) రామగుండంస్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మధ్యాహ్నం,12 గంటలకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరై, మాట్లాడుతూ...రాబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్ కోసం గ్రాడ్యుయేట్స్ పూర్తి చేసిన వారి, డాక్యుమెంట్స్( ఆధార్ కార్డు,డిగ్రీ సర్టిఫికెట్,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,ఓటర్ ఐడి కార్డ్ )తీసుకొని వారి ఓటర్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రతి ఒక్క డివిజన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు,డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరూ...అన్ని డివిజన్లో తిరిగి తీసుకోవాలని,అలాగే రాబోయే కార్పొరేటర్ ఎలక్షన్ దృష్టిలో పెట్టుకొని,ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి డివిజన్లో తిరుగుతూ.. రామగుండం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న రామగుండం ఎమ్మెల్యే,చేస్తున్న అభివృద్ధిని ప్రతి ఒక్కరికి అర్థం అయ్యేలా చెప్పాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## బి, ఫార్మసీ విద్యార్థుల ప్రవేశం కొరకు ధ్రువపత్రాల పరిశీలన

**- డాక్టర్ స్వప్న రెడ్డి, ప్రిన్సిపాల్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 20,( నిజ%శీ% న్యూస్)2024-2025 విద్యాసంవత్సరానికి గానంతెలంగాణ సాంఘికసంక్షేమ గురుకుల మహిళ ఫార్మసి కళాశాలలో బి.ఫార్మసిప్రవేశం కొరకు విద్యార్థులు టి జి ఎపిసెట్ షెడ్యూల్ క్రమంలో ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 21 వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరుగుతుందని, ధ్రువపత్రాల పరిశీలనంతరం కళాశాల ఎంపిక ప్రాతిపదికలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ ఫార్మసి కళాశాల ( టి జి, ఎపిసెట్బి2024)లో కళాశాల కోడ్ , టి ఎస్ పి డబ్ల్యు మహబూబాబాద్ గా ఎంపిక చేసుకోగలమన్నారు. కళాశాల ఎంపిక ఈనెల 21వ తేదీనుండి 25వ తేది వరకు తొలివిడత చివరివిడతలో భాగంగా వచ్చే నెల అనగా నవంబర్ 5వ తేదీ నుండి 6వ తేదీ వరకు జరుగుచున్నవని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. యం. స్వప్నరెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# మానుకోట పట్టణంలో కరెంటు కష్టాలు అంతా ఇంతా కాదయ్యా..

**- గత వారం రోజుల నుండి ఉదయం 10 నుండి 15 సార్ల రాత్రి ఐదు సార్లు కరెంటు పోతుంది.**
**- పగలు విపరీతమైన ఎండ ఉక్క పోత తోటి సతమతమయ్యే ప్రజలు.**
**- రాత్రి అయ్యిందంటే విపరీతమైన దోమలు ఇలాంటి సమయంలో కరెంట్ కట్.**
**- ఒక్క నెల కరెంటు బిల్లు కట్టకపోతే మిడతల దండుల వచ్చి పడతారు విద్యుత్ శాఖ అధికారులు.**
**- రేపు కడతామన్న వినకుండా కరెంట్ కట్ చేసి వెళ్ళిపోతారు. విద్యుత్ శాఖ అధికారులు.**
**- లక్షలాది రూపాయలు విద్యుత్ శాఖ వారికి బకాయిలు ఉన్న బడా బాబుల దగ్గరికి వీరు పోరు.**
**- వీరికి దొరికేది బక్క ప్రాణులు, కిందిస్థాయి ప్రజలు, మధ్యతరగతి కుటుంబీకుల మీద వీరి ప్రతాపం.**
**- కాబూలీ వారికి బాకీ ఉంటే ఏ విధంగా జబర్దస్త్ గా వసూలు చేస్తారో పట్టణ విద్యుత్ శాఖ అధికారులు కాబూలీ వారిని కూడా మించిపోయారు.**
**- మానుకోట ఎమ్మెల్యే మండలాలలోని ప్రతి మండల సమావేశాల లో విద్యుత్ అధికారులను కరెంటు విషయంలో మందలిస్తూనే ఉన్నాడు.**
**- సమయం సందర్భం లేకుండా నియోజకవర్గంలో, పట్టణంలో కరెంటును తీసివేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయొద్దని ఎన్నో మార్లు హెచ్చరించడం కూడా జరిగింది.**
**- అయినా పద్ధతి మారని విద్యుత్ శాఖ అధికారులు. కరెంటు పోయింది అంటే పగలే కానీ, రాత్రి కానీ జిల్లా అధికారుల ఫోన్లన్నీ స్విచ్ ఆఫ్.**

స్టేట్ బ్యూరో, అక్టోబర్ 20, (నిజం న్యూస్)మహబూబాబాద్ నియోజకవర్గంలో ని పలు మండలాలలో, ముఖ్యంగా మానుకోట పట్టణంలో ఎప్పుడు కరెంటు వస్తుందో? ఎప్పుడు కరెంటు పోతుందో? తెలియని పరిస్థితి ఏర్పడింది.ఇటీవల గత కొద్దికాలం నుండి ఉదయం సుమారు 10 నుండి15 సార్లు, రాత్రి సుమారు 5, 6 సార్లు మానుకోట పట్టణంలో కరెంటు పోతుంది. అసలే ఎండాకాలం కాకపోయినా. విపరీతమైన ఎండాకాలం లాగా ఎండలు కొడుతున్న, రాత్రిపూట దోమలు స్వైర్య విహారం చేస్తూ ప్రజలు లేనిపోని రోగాల పాలు అవుతున్న విద్యుత్ శాఖ అధికారుల కు ఇసుమంత అయినా పట్టణ ప్రజలపై, నియోజకవర్గ ప్రజలపై జాలి కూడా కలగడం లేదు. నియోజకవర్గస్థాయిలోని ప్రతి మండలాలలో మండల స్థాయి సమావేశాలలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఘాటైన పదజాలంతో విద్యుత్ శాఖ అధికారులను మందలిస్తున్న కూడా "చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు" ఉన్నది. అవసరం ఉన్న లేకున్నా కరెంటు తీసి ప్రభుత్వాన్ని బదనాం చేయవద్దని ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు ప్రతి పత్రికా సమావేశాలలో చెబుతున్నా కూడా వారి రూటే వేరు. "సీతయ్య ఎవరిమాటా వినడు" అనే చందంగా ఉంది మానుకోట విద్యుత్ శాఖ అధికారుల పనితీరు. ఇకపోతే పట్టణంలో, నియోజకవర్గంలో పదివేలకు పైన ఉన్న విద్యుత్ బకాయిలు ఎన్ని



ఉన్నాయో అవి ప్రభుత్వ కళాశాలనే కానీ, ఆసుపత్రి లే కానీ, ప్రైవేట్ ఆసుపత్రి లే కానీ, మిల్లర్లే కానీ క్రషర్ మిల్లులే కానీ ఏ వ్యవస్థలో విద్యుత్ శాఖకు ఎంత బకాయి ఉన్నారో మీ నిజాయితీనిచాటుకోవాలనుకుంటే బాహటంగా తెలపాలని పలుసంఘాలుకోరుతున్నాయి.నియోజకవర్గ ప్రజలను, పట్టణ ప్రజలను రోగాల పాలు చేయాలని కంకణం కట్టుకున్నట్లు ఉంది విద్యుత్ శాఖ అధికారుల తీరు. అయ్యా! ఎమ్మెల్యే మురళి నాయక్ గారు మీరు ఏమి చేసినా, చేయకున్నా మానుకోట నియోజకవర్గానికి, పట్టణానికి విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజల కోరిక. ఇక నియోజకవర్గంలో కానీ, పట్టణంలోనే కానీ పగలే కానీ, రాత్రి కానీ విద్యుత్ పోయిందంటే జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఫోన్లు స్విచ్ఛ్ ఆఫ్ అవుతున్నాయి. మరి ప్రజలు, పలు రాజకీయ నాయకులు ఏ ఉన్నతాధికారికి ఎవరికి ఫోన్ చేసి కరెంటు ఎప్పుడు వస్తుందో తెలుసుకోవాలంటే ఎలా?."ప్రాణం పోకడ, కరెంటు రాకడ"అన్న చందంగా ఉంది మానుకోట నియోజకవర్గ ప్రజల, పట్టణ ప్రజల పరిస్థితి. ఇక విద్యుత్ అధికారుల పరిస్థితి చూస్తే కింది స్థాయి వారు, మద్యస్థ ప్రజలు ఒక్క నెల విద్యుత్ బకాయి ఉన్నా కూడా రాబందుల కంటే అధ్వానంగా ఇంటి ముందు వాలి రేపు కడతామన్న వినకుండా కరెంట్ ని కట్ చేస్తున్నారు. ఈ పరిస్థితి పెద్ద మొత్తంలో కరెంటు బకాయిలు ఉన్నవారికి వర్తించదా?. మరి ఈ విషయంలో విద్యుత్ అధికారులు సమాధానం చెప్పాలి. ఇకపోతే నెలకు ఒక రోజు మూడు గంటలు, ఒక్కొక్కసారి ఉదయం నుండి మధ్యాహ్నం వరకు రోడ్లకు ఇరువైపున ఉన్న చెట్లను కొట్టేస్తున్నాము, సబ్ స్టేషన్లలో రిపేర్లు ఉన్నాయి అని విద్యుత్తును కట్ చేస్తున్నారు. విద్యుత్ అధికారుల వల్ల ప్రభుత్వం బదనాం అవుతుంది అనటంలో ఏలాంటి సందేహం లేదని పలు రాజకీయ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గంలోనే కానీ పట్టణంలోనే కానీ విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణి డిప్యూటేషన్లలో సీనియర్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

రామగుండం అక్టోబర్ 20 నిజం చెపుతాం మారుపేరులపై విజిలెన్స్ దర్యాప్తులను సత్వరమే పూర్తి చేసి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి!సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక. తేది:20-10-2024.న సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం గోదావరిఖని హెచ్ ఎం ఎస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ యొక్క సమా వే శంలో, హెచ్ ఎం ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు జీ రాములు పాల్గొని, మాట్లాడుతూ...సింగరేణిలో సంవత్సరాల తరబడి పని చేస్తున్నటువంటి సీనియర్ కార్మికులకు సర్ఫేసులలో డిప్యూటేషన్ పై అవకాశాలు ఇవ్వకుండా జూనియర్ కార్మికులకు ఇవ్వడం సరైనటువంటిది కాదనీ,సీనియర్ కార్మికులను కంపెనీ అధికారులు గుర్తించి వారికి న్యాయంగా డిప్యూటేషన్ అవకాశాలు కల్పించాల్సిందిగా సింగరేణి యాజమాన్యానికి అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేశామనీ,కొంతమంది దళారీలచే లక్షల రూపాయలు చేతులు మారి డిప్యూటేషన్ల దందాను కొనసాగిస్తున్నారనీ అన్నారు. సింగరేణి ఉన్నత అధికారులు దీనిపై దృష్టి సారించాలని పారదర్శకత పాటించి ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలని కోరుతున్నామన్నారు.అలాగే సింగరేణిలో 30-40 సంవత్సరాల క్రితం పనిచేసిన కార్మికులు మారు పేర్లు కలిగి ఉన్నారని,వారి వారసులకు ఉద్యోగాలు కల్పించడంలో.. సింగరేణి యజమాన్యం అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తుందనీ,గతంలో గుర్తింపు సంఘం గా ఉన్న టీబీజీకేఎస్,టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా మారు పేర్లను సరి చేస్తామని,సింగరేణి కార్మికులకు హామీ ఇచ్చి నిలబెట్టుకోలేదనీ,రిటైర్డ్ అయిన కార్మికుల కుటుంబాలు తమ వారసుల ఉద్యోగాల విషయములో విజిలెన్స్ ఎంక్వయిరీ ల పేరిట,అనేక కేసులు పెండింగ్లో ఉండడం వల్ల ఎదురు చూస్తున్నారనీ, వీటి అన్నిటిపై సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మారుపేర్లను సరిచేసి,వారి కుటుంబాలకు ఉద్యోగాలు వెంటనే కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.సింగరేణి యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యల ను పరిష్కరించాలని లేని యెడల సింగరేణి వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ యొక్క సమావేశంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు జక్కుల



నారాయణ,ఈ నరేష్,ఎం కొమరయ్య,పి శేఖర్,జి మల్లేశం,ఈ రాజేందర్.పెగడపల్లి రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఎన్నెస్సార్ హాస్పటల్ బృందం

**-పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగ పడుతాయి - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) అక్టోబర్ 20: ప్రజా శ్రేయస్సు కొరకు ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈరోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్లో అపోలో రిచ్ ఎన్నెస్సార్ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే కాంక్ష చాలా గొప్పదని అన్నారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ప్రతీ ఆరు నెలలకు ఒకసారి తమ ఆరోగ్య స్థితిగతులపై టెస్ట్ లు నిర్వహించుకోవాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని



ఎన్నెస్సార్ సేవలు మరువ లేనివని విద్యా ,వైద్యం పరంగా ఉమ్మడి జిల్లాలోనే వేలాది మందికి సేవలు అందించడం జరుగుతుందని ఇక పేద ప్రజలకి మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అనంతరం ఎన్నెస్సార్ హాస్పిటల్ అధినేత సంపత్ రావు మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 1230 మంది కి వైద్య సేవలు అందించడం జరిగిందని, ఇంకా భవిష్యత్తులో మరెన్నో వార్డులలో గ్రామాలలో కూడా ఈ క్యాంపు పూర్తిస్థాయిలో నిర్వహించి ప్రభుత్వపరమే కాకుండా ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ పక్షాన ప్రజలకి నిరంతర సేవలు అందిస్తామని వైద్య పరీక్షలకి వచ్చిన వారికి తగు పరీక్షలు బీపీ, షుగర్, ఈసీజీ, టు డికో బ్లడ్ శాంపిల్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ నగేష్ క్రిటికల్ కేర్ డాక్టర్ సంపత్ కొండల్ రెడ్డి కార్డియాలజిస్ట్, డాక్టర్ ఫణీంద్ర న్యూరో సర్జన్ డాక్టర్ అభిలాష్ ఆర్థోపెడిక్ డాక్టర్ దిలీప్ జనరల్ మెడిసిన్ డాక్టర్ రాజిరెడ్డి జనరల్ సర్జరీ డాక్టర్ అగస్త్య సిఈఓ కృష్ణమూర్తి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ నదీమ్ జనరల్ మేనేజర్ సుమన్ రావు డ్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజకుమార్ తదితర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# వేములవాడలో అంగరంగ వైభవంగా శ్రీ మద్భాగవత సప్తాహ ప్రవచనములు ప్రారంభం



**- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**- బ్రహ్మ శ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ గారిచే ప్రవచనాలు**
**- దువ్వ శ్రీనివాస్-ఉమారాణి కుటుంబం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ.**
**- అధిక సంఖ్యలో పాల్గొన్న వేములవాడ పట్టణ పుర ప్రముఖులు,ఆర్యవైశ్య సోదరి సోదరీమణులు**

వేములవాడ అక్టోబర్ 20,(నిజం చెబుతాం) వేములవాడ పట్టణంలో దువ్వ శ్రీనివాస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బ్రహ్మ శ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ గారి చే నిర్వహిస్తున్న శ్రీ మద్భాగవత సప్తాహ ప్రవచనములు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రవచన కార్యక్రమంలో ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో వేములవాడ పట్టణ పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఆర్యవైశ్య సోదరి సోదరీమణులు కోలాటాల నృత్య ప్రదర్శన మధ్యన గురూజీ ఎదుర్కొని అంగరంగ వైభవంగా ఇట్టి కార్యక్రమాన్ని, ప్రారంభించి విజయవంతము చేశారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

సిరిసిల్ల, అక్టోబర్ 20(నిజం చెపుతాం)క్రీడలతో మానసిక ఉల్లాశం ఏర్పడుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఆదివారం సిరిసిల్ల పట్టణంలో కాలేజ్ గ్రౌండ్ లో రాజన్న సిరిసిల్ల ప్రీమియం సీజన్ 2 కాంగ్రెస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడా పోటీల నిర్వహణ వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలతో స్నేహభావం పెరగడానికి ఉపయోగపడుతుందని అన్నారు. క్రీడలు అంటే ప్రత్యేక ఆసక్తితో వాలీబాల్ పోటీలలో పాల్గొని మంచి బహుమతుల సైతం తాను సాధించానని ప్రభుత్వ విప్ తెలిపారు. యువత కబడ్డీ, కోకో, వాలీబాల్ మొదలగు అన్ని రకాల క్రీడల వైపు ఆసక్తి చూపించాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నరన్నారు.2026 ఒలంపిక్స్ నాటికి తెలంగాణ నుంచి పతకాలు సాధించాలని సెలక్షన్ కు ప్రభుత్వం క్రీడా జ్యోతి పాలసీ తయారు చేస్తుందని అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు అనంతరం క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన విజేతలకు బహుమతులను అందజేశారు.

# దోచుకున్న బీఆర్ఎస్ నేతలే నిరసనలు, ధర్నాలు చేయ మనడం విడ్డూరంగా ఉంది




**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ**

తంగళ్లపల్లి, అక్టోబర్ 20, (నిజం చెపుతాం)అధికారంలో ఉన్నప్పుడు చేయరాని పనులు చేసి, అడ్డగోలుగా హామీలు ఇచ్చి వాటిని అమలు చేయనిది మీరు, ప్రజల సంక్షేమమే పరమావధిగా ప్రజా పాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై అవాకులు చెవాకులు పేలితే సహించేది లేదు వరంగల్ డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాట ప్రకారం రైతు బరోసా ఇస్తాం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం గుట్టలకు,పుట్టలకు రైతు బరోసా ఇచ్చింది..అలా జరగకుండా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశ్యం, గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా ఉండడానికి సమగ్ర దర్యాప్తు చేసి రైతు బరోసా ఇవ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం,మేము తప్పుచేస్తే మమ్మల్ని నిలదీయండి. కానీ గత ప్రభుత్వం చేసిన తప్పులను మా ప్రభుత్వానికి ఆపదిస్తే సహించం, కేటీఆర్, ఆయన మిత్ర బృందం ప్రజా ధనాన్ని దోచుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేయలేదా? మీరు అధికారంలో ఉన్నప్పుడు పుట్టలకు, గుట్టలకు కోట్ల రూపాయల రైతు భరోసా ఇచ్చి రూపాయలు మీ అనుచరులకు కట్టబెట్టిన విషయం వాస్తవం కాదా? అని ప్రశించారు. వాళ్ళకు అండగా ఉండి, వాళ్ళని కాపాడడానికే ఇలాంటీ ధర్నాలకు కేటీఆర్ పిలుపిస్తున్నాడని, అర్హులైన రైతులలందరికీ రైతు బరోసా ఇస్తాం, ప్రతిపక్ష పార్టీ నేతల మాటలు నమ్మి మోస పోవద్దు అనర్హులను యేరివేసి..సమగ్ర దర్యాప్తు చేయడం వల్లనే రైతు బరోసా రావడం లేటవుతుంది,సర్పంచుల బిల్లులు రాక పోవడానికి గత ప్రభుత్వ తప్పిదాలే కారణం, స్వంత నియోజకవర్గానికి సంబంధించిన సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వలేని పరిస్థితి తెచ్చింది కేటీఆర్, చేసిన పనులకు బిళ్ళులిస్తే సర్పంచులు సంతోషంగా ఉండే వారని, పాం హౌస్ లకే ప్రయారిటీ ఇచ్చి, గ్రామ అభివృద్ధికి పాటు పడిన సర్పంచులకు బిల్లులు ఇవ్వక పోవడం బాధాకరం అని అన్నారు. ఎవ్వరీ మీద ఎలాంటి కక్ష్య లేదని, బిల్లులు ఆపుమని ఎవ్వరు చెప్పలేదని,బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడి మళ్ళీ గెలవనని భయపడి బిల్లులను పెండింగ్ పెట్టిందే కేటీఆర్ అని ఖజానాలో పైసల్ ఏ పామ్ హౌస్ లకు పోయాయినాయో అందరికీ తెలుసు, గత ప్రభుత్వం చేసిన తప్పులను మాకు అపాదిస్తే సహించేది లేదు అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రవీణ్ జే టోని, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ల నరసింహ గౌడ్, డైరెక్టర్లు పొన్నాల పరశురాములు, ఆరేపల్లి బాలు, మైనార్టీ అధ్యక్షులు మాజీ ఉప సర్పంచ్ పెద్ద తిరుపతి, సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గణేష్, జిల్లా ఫిషర్ కమిటీ ప్రధాన కార్యదర్శి చెన్నవేని ప్రశాంత్, మిరాల శ్రీనివాస్ యాదవ్ బాబు అలీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ ,చందు, ఒక్క వాసు గుగ్గిళ్ళ అభినయ్, బండి పరశురాములు సలీం పయ్యావుల శ్రీనివాస్ మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గాంధీభవన్ లో కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా సమావేశంలో పాల్గొన్న రేవల్లి మండల్ సోషల్ మీడియా కన్వీనర్ రామచందర్




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 20 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ పెట్టెం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల సోషల్ మీడియా కోఆర్డినేటర్ల లతో గాంధీభవన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ నవీన్ పెట్టెం ఆహ్వానం మేరకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం గాంధీభవన్ కు వెళ్లడం జరిగింది ఈ సమావేశంలో వనపర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొనడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ పెట్టెం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు మరియు పార్లమెంట్ ఎన్నికలలో ఏ విధంగా అయితే మీరు కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారో అదేవిధంగా వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను జోరుగా ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా కృషి చేయాలని అన్నారు సోషల్ మీడియా కోఆర్డినేటర్ల పనితీరును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభినందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇందిరమ్మ కమిటీలలో సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు.రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి,ఎంపిటిసి, సర్పంచులు,వార్డు కౌన్సిలర్స్ , టిక్కెట్లు కాంగ్రెస్ పార్టీకి గెలవడానికి కృషి చేసిన సోషల్ మీడియా కన్వీనర్లకు టిక్కెట్లు వచ్చే విధంగా కష్టపడిన కార్యకర్తలకు ఇస్తామని మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నో సమావేశంలో చెప్పడం జరిగింది కావున సోషల్ మీడియా విభాగం నుంచి కష్టపడిన వారికి టిక్కెట్లు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పై చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు రక్షణ కవచన్ల పనిచేయాలని సూచించారు.రివ్యూ మీటింగ్ కు హాజరైన టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్వారపోగు వెంకటేష్.రేవల్లి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామ్ చందర్.గోపాల్ పేట్ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదరిస్తున్న ప్రజలు

**- ఆర్.లోక్ నాథ్ రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 20 (నిజం చెపుతాం)గోపాల్ పేట్ మండలం పోలికపాడు గ్రామంలో ప్రవీణ్ కుమార్ గౌడ్ ఆనంద్ అధ్యక్షతన పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి మండల బిజెపి అధ్యక్షుడు ఆధ్వర్యంలో బిజెపి ఇంటింటి సభ్యత్వం చేయిస్తున్న ఆర్ లోక్నాథ్ రెడ్డి జిల్లా సభ్యత్వ కోఆర్డినేటర్,మాజీ జడ్పీ చైర్మన్ మరియు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి మండల సభ్యత్ కోఆర్డినేటర్ మరియు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో బిజెపికి అపూర్వ స్పందన ఉందని గోపాల్పేట మండలం లో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు జరుగుతా ఉందని తెలిపారు యువకులు మహిళలు రైతులు నరేంద్ర మోడీ గారి పరిపాలన సుభిక్షంగా సురక్షితంగా దేశ అభ్యున్నతి కోసం వారు తెలియజేశారు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో అభద్రతాభావం నెలకొంది రైతు భరోసా ఇప్పుడు అప్పుడు ఇస్తామని కాలయాపన చేస్తా ఉన్నది కాబట్టి రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని అదేవిధంగా రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో ఇంతవరకు కాకపోవడం దురదృష్టకరమని ఒక కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో మాఫీ చేస్తామని ఇంతవరకు చేయలేదు కాబట్టి వెంటనే 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ప్రతి గ్రామంలో వెళ్లాయని గ్రామాల అభివృద్ధి జరిగాయంటే నరేంద్ర మోడీ గారి యొక్క నిధులతోనే అని అదేవిధంగా ప్రపంచ దేశంలో మూడవ ఆర్థిక వ్యవస్థగా మారనుంది బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో చెప్పింది చేస్తా ఉన్నది ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రాబోయే రోజుల్లో నేరుగా వారి యొక్క ఫోన్లలో మెసేజ్ రూపంలో వస్తాయని తెలియజేశారు పార్లమెంట్ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున బిజెపికి ఓట్లు వేశారని అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి విజయ డంక మోగిస్తుందని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి రావడం అని వారు తెలియజేశారు ఈ చిత్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువకులు స్వచ్ఛందంగా వచ్చి పాల్గొని సభ్యత్వం చేశారు మరియు ఈ కార్యక్రమానికి మాజీ మండల అధ్యక్షుడు రాకాసి అరవింద్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# శ్రావణిని సన్మానించిన ఎమ్మెల్యే




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 20 (నిజం చెపుతాం) పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు ముకుంద రెడ్డి అరుణ దంపతుల కుమార్తె శ్రావణి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో పబ్లిక్ హెల్త్ సెక్టార్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించుకుంది.వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం వనపర్తి లోని నంది హిల్స్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శ్రావణిని అభినందిస్తూ శాలువాలతో సన్మానించారు.కుటుంబ పరిస్థితులను సమన్వయం చేసుకుంటూనే ఓపెన్ క్యాటగిరిలో ప్రభుత్వ ఉద్యోగం ను సాధించడం అభినందించదగ్గ విషయమని ఎమ్మెల్యే శ్రావణిని ప్రశంసించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుప్పిరెడ్డి అశోక్ రెడ్డి,కుటుంబ సభ్యులు కరుణాకర్ రెడ్డి ఆనందలక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్బిఐ చైర్మన్ కు ఘన సన్మానం

**- డాక్టర్ పూరి సురేష్ శెట్టి**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 20 (నిజం చెపుతాం) ఆర్యవైశ్య ముద్దుబిడ్డ చల్లా శ్రీనివాస్ గుప్తా ఎస్బిఐ చైర్మన్ గా పదవి పొందిన తరువాత మొదటిసారిగా వనపర్తికి విచ్చేసిన సందర్భంగా వారికి టీజీ వెంకటేష్ తరపున శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి ఆధ్వర్యంలో ఆయనకు పూలమాల శాలువా సో ఘనంగా సన్మానం ఈ సందర్భంగా పూరి సురేష్ శెట్టి మాట్లాడుతూ మానవపాడు మండలంలో ఇదివరకు పేరు ప్రఖ్యాతులుగారించిన సురవరం ప్రతాపరెడ్డి మొదటి వ్యక్తి కాగా ఎస్బిఐ చైర్మన్గా పోతులపాడు గ్రామానికి చెందిన చల్ల శ్రీనివాస గుప్తా ఎస్బిఐ చైర్మన్ గా నియమితులు కావడం మానవపాడు మండలం చేసుకున్న అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సిఏ ఫోరం అధ్యక్షులు కలిమిచర్ల విజయ్ కుమార్,చల్లా విజయ్ కుమార్, అనంత వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పిలుపుమేరకు రోడ్డుపై బైఠాయించిన బిఆర్ఎస్ నాయకులు



పెబ్బేరు మండలం రిపోర్టర్ అక్టోబర్ 20 (నిజం చెపుతాం) ఎన్నికల సమయంలో రైతులకు రైతు భరోసా కింద15000 రూపాయలు ఇస్తానని మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు తుంగలో తొక్కి రైతులను నట్టేట ముంచుతున్న సీఎం రేవంత్ రెడ్డి పై పెబ్బేరు పట్టణంలో సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో బి ఆర్ ఎస్ మండల నాయకులు రోడ్డుపై బైఠాయించి ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు వానకాలం పంటకు గాను 7500 రైతు భరోసా వేస్తామని మాయమాటలు చెప్పి ఇప్పుడు రైతులకు చెల్లించే రైతు భరోసా కు ఖజానా లేదు అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు చేతులెత్తేయడంతో నిరసనగా పెబ్బేరు మండలంలోని వివిధ హోదాలో ఉన్న నాయకులు రోడ్డుపై బైఠాయించి సీఎం దిష్టి బొమ్మను దహనం చేశారు ఇట్టి కార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేష్ గారు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ వైస్ చైర్మన్ కర్త స్వామి గారు వివి గౌడ్ వివిధ హోదాలో ఉన్న మండల నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేయడం జరిగినది.

# ఎస్బిఐ బ్యాంకు చైర్మన్ ను సన్మానించిన వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 20 (నిజం చెపుతాం) ఎస్బిఐ బ్యాంక్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా వనపర్తికి వచ్చిన చల్ల శ్రీనివాసులు శెట్టి దంపతులను వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డి పుష్పగుచ్ఛం శాలువాతో సన్మానించి స్వాగతించారు.

# ఎం,ఎస్,ఎం,ఈ పథకాలు,ఇంటర్ ఫైనార్స్ అవగాహన సదస్సు

**- ఎంపీ డాక్టర్ మల్లు రవి**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 20 (నిజం చెపుతాం)ఈ నెల 22న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే ఎం ఎస్ ఎం ఈ పథకాలు మరియు ఎంటర్ ఫైనర్స్ పై అవగాహన సదస్సు.నాగర్ కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఇట్టి కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవితో పాటు నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, మహబూబాబాద్ నగర్ డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతు భరోసా,రుణమాఫీ ఎగవేతపై ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం

**- రేవల్లి మండల కమిటీ**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 20 (నిజం చెపుతాం)రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా ఈరోజు రేవల్లి మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన చేయడం జరిగింది.ఈసందర్భంగా బిఆర్ యస్ జిల్లా నాయకులు దోడ్ల రాములు,మాజీ యంపిపీ సేనాపతి,మండల మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు శివరాం రెడ్డి, రమేష్ యాదవ్ మాజీ యంపిటీసిలు కురుమతి రెడ్డి శ్రీశైలం మాజీ సర్పంచ్లు సునీల్, జగదీష్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా, మైనారిటీ నాయకులు అబ్దుల్ మహమూద్, మండల బిఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు అమలు కాని హామీలు ఇచ్చి ఎన్నికల తరువాత ప్రజలను మోసం చేశారు అని విమర్శిస్తున్నారు.ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా ఇప్పుడు అప్పుడు ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ తీరును ఎండగట్టారు.. రైతు రుణమాఫీ డిసెంబర్ లో తెచ్చుకోండి జనవరిలో ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పటికీ 10 నెలలు అయినా రైతులకు ఇవ్వక బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారని విమర్శించారు. అనువు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒడలో ఉన్నత సేపు ఒడ మల్లన్న అని గడ్డకి ఎక్కినాకు బోడి మల్లన్న అన చందాగా వ్యవహరిస్తున్నారు అని విమర్శిస్తున్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అర్జున్ రావు, కృష్ణారెడ్డి,భాస్కర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, కాల కురుమయ్య,చిన్న భీమయ్య,రాములు,లింగస్వామి, రాజ వర్ధన్ రెడ్డి,

# రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా మండల కేంద్రంలో నిరసన



పెద్దమందడి మండల రిపోర్టర్( నిజం చెపుతం ) అక్టోబర్ 20 రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా నేడు పెద్దమందడి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలకు రైతులు బి ఆర్ ఎస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరైనారు ఎకరానికి రూ. 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ తీరును ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు సూచిస్తూ బీఆర్ఎస్ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి పిలుపుమేరకు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ నేతలు మాట్లాడుతూ.కాంగ్రెస్ గెలిస్తే రైతు బంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందన్నారు.వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు..రేపు,మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగింది.ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు.మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేదే లేదు.సబ్ కమిటీ,గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు మిమ్మల్ని వదిలిపెట్టరు..ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు వారి ఉసురు తప్పదని, రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారన్నారు.కే.సీ.ఆర్ గారు పదివేలు ముష్టి వేస్తున్నాడు...మేము రూ.15 వేలు ఇస్తామన్న రైతు బంధు ఎక్కడ? పేదల ఇండ్లను,జీవితాలను పడకొట్టి రూ.లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులుంటాయా?మీరు చెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ.7500 ఇచ్చేందుకు పైసలు లేవా?పచ్చి అబద్దాలతో,మోసాలతో రైతులను ప్రజలను దగా చేశారన్నారు.నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారు..రుణమాఫీ మోసం చాలదన్నట్లు,ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ప్రజలే నిలదీస్తారని అసమర్థ కాంగ్రెస్ ను నిలదీశారు .రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ పార్టీని వదిలేది లేదని తేల్చిచెప్పారు ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండలం మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి %ం౨% సెల్ జిల్లా నాయకులు పానుగంటి సురేష్, గొర్ల కాపరుల సంఘం డైరెక్టర్ నాగేంద్ర యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సేనాపతి, బి ఆర్ ఎస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ కురుమూర్తి, మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మన ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి కాదు 6 గ్యారంటీల ఎగవేత రేవంత్ రెడ్డి

## - మండల పార్టీ అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్.



కల్వకుర్తి కడ్తాల్ ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 20 (నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నది ఎనుమల రేవంత్ రెడ్డి కాదని ఆయన ఆరు గ్యారెంటీల ఎగవేత రేవంత్ రెడ్డి అని కడ్తాల్ మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్ ,మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. అమలు కానీ అడ్డగోలు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసి దొంగచాటున అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రజలు పడుతున్న కష్టాలను కళ్లారా చూసుకుంటూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు కడ్తాల్ మండల కేంద్రంలో రైతు మహాధర్నా కార్యక్రమంలో తో పాటు రైతులతో మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ సర్కారు పై నిప్పులు చెరిగారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రెండు పంటలు కాదు మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలన్న రేవంత్ ఇవాళ రాష్ట్రానికి ఆయన్నే ముఖ్యమంత్రి ఉండికూడా ఒక్క పంటకు కూడా రైతు బంధు ఇవ్వలేని దుస్థితిలో పాలనను కొనసాగిస్తున్నారని ఫైరయ్యారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఏ ఒక్క వర్గాన్ని కూడా న్యాయం చేయలేకపోతున్నాడని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కేసి గుడ్డి ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్ పనితీరును రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని ఈ రేవంత్ సర్కార్ కి సరైన సమయంలో సరైన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ రైతు కో-ఆర్డినేటర్ వీరయ్య, సర్పంచులు లక్ష్మి నరసింహా రెడ్డి,తులసి రామ్ నాయక్, హరిచంద్ నాయక్, కృష్ణయ్య,నరసింహ గౌడ్, డైరెక్టర్ వెంకటేష్, మాజీ ఎంపీటీసీలు మంజుల, చంద్రమౌళి, రైతు సమితి సభ్యులు నరసింహ, నాయకులు సి. హెచ్ మహేష్,హెచ్ ఆర్ మహేష్,పాండు,శ్రీను,బాబా, కృష్ణ,అంజి,సాబీర్,వెంకటేష్, జగన్, యాదవ్,యాదయ్య, మహేష్,శ్రీకాంత్,ప్రశాంత్, అంజి, శ్రీశైలం, భాస్కర్,సుమన్, రాజు, చందర్, సాయి,భీమన్,శ్రీను, వెంకటయ్య,ఇర్షాద్, జగన్, లక్ష్మయ్య,గోపాల్,బిక్షపతి, దేవుల, చంద్రయ్య, మల్లేష్, సక్రు, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి లో కల్వకుర్తి వెనుకబాటుకు జైపాల్ యాదవ్ కారణం



## - కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్.

కల్వకుర్తి ఆమనగల్ ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 20 ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి పోవడానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కారణమని కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు,రాష్ట్ర రాజధానికి కూత వేట దూరంలో ఉన్న దశబ్దాల కాలంగా కల్వకుర్తి నేటికి ఆశించినంత అభివృద్ధి సాధించలేకపోయిందని, దానికి కారణం మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన జైపాల్ యాదవ్ అహంకారం, అభివృద్ధి పై చిత్తశుద్ధి లేకపోవడమేనని ఘాటుగా విమర్శించారు. ,కల్వకుర్తి అభివృద్దే ప్రధాన ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పై ,జైపాల్ యాదవ్ అక్కసుతోనే ఉద్దేశపూర్వక విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. జైపాల్ యాదవ్ కు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పిన ఆయన ప్రవర్తన తీరు మరకపోవడం శోచనీయమన్నారు,విజయ్ రాథోడ్ ఆదివారం మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో మీరు ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో కె.ఎల్.ఐ ప్రాజెక్టు పూర్తి అయ్యిందా 2018 సంవత్సరం వరకు పూర్తి కావాల్సింది ఎందుకు పూర్తి చేయలేకపోయారు. కనీసం వెల్దండ మండలం పరిధిలోని చెర్కూర్ శివారులో 300 మీటర్ల పొడవున కావాల్సిన కాలువ పనులు రైతులకు ఒప్పించి చేయించలేకపోయారు ఎమ్మెల్యే గా ఉండి ఇదేనా మీ అభివృద్ధి.మొన్న కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎమ్మెల్యే గా గెలిచిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గెలిచిన 9 నెలలకే కె.ఎల్.ఐ కాలువలో నీళ్లు తీసుకొచ్చారు.అమనగల్ లో 2018 సంవత్సరం లో మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేరిందా మీరు 5 సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉండి మీరు ఏం పనిచేశారు. అమనగల్ లో 100 పడకల ఆసుపత్రి అన్నారు.పాలిటెక్నిక్ కళాశాల అన్నారు.ఏమైంది మొన్న మా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గెలిచిన తర్వాత పనులు ప్రారంభించారు.మీషన్ ప్రగతిలో అమనగల్ సురసముద్రాన్ని మినీ ట్యాంక్ బండ్ నిర్మాణము ఏమైంది ఎందుకు పూర్తి కాలేదు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఒక్కటైన పూర్తి చేసిర్రా. ఎంత సేపు సీఎం కేసీఆర్ దగ్గరికి పోయి లేటర్ ఇచ్చుకుంటే పోయారు.కనీసం కె.ఎల్.ఐ ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించలేదు మీరు ఇప్పుడు మా ఎమ్మెల్యే కసిరెడ్డి వచ్చి రైతులకు 17 కోట్ల రూపాయలు నష్టపరిహారం ఇప్పించారు.డీ82 కాలువ 2018 లో పూర్తి కావాల్సింది అప్పుడు మా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేసిన పనులే ఇప్పటికి కొనసాగుతున్నాయి. అస్సలు మీరు పట్టించుకోలేదు.చేరుకురూ శివారులో కేవలం 300 మీటర్ల కాలువ పని చేయించలేపోయారు. పని చేసి ఉంటే ఇప్పటికి నీళ్లు వచ్చేటివి మొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి గెలవగానే జూన్ 15 వ.తేదీన పనులు ప్రారంభించారు.అప్పుడే ఇక్కడ నీళ్లు వస్తున్నాయి. ఇదేనా మీ అభివృద్ధి జీవో పేపర్లు చూపిస్తారు ఒక్క జీవో అయిన అయిందా. అమనగల్ లో కనిసం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభించలేకపోయారు.4 రోజుల క్రితం ఎమ్మెల్యే కసిరెడ్డి కల్వకుర్తి అభివృద్ధి కి 204 కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చారు అనే విషయం గుర్తు చేశారు.మీరు అభివృద్ధి చేయలేదనే మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు మీకు గుణపాఠం చెప్పారు, అభివృద్దే ధ్యేయంగా పనిచేసే కసిరెడ్డి నారాయణరెడ్డి ని ఎమ్మెల్యే గా గెలిపించి పట్టం కట్టారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ మేడిగడ్డ అధ్యక్షుడు రాజ్ కుమార్,రమేష్ నాయక్,రాములు,నరేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ప్రాంతాన్ని అభివృద్ధి పరచడమే మా ద్వేయం..

## - పెద్దపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుదా

## - ప్రజలందరూ సహకరించండి..



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (నిజంచెపు తాం):- పెద్దపల్లి పట్టణంలో కోటి నలభై తొమ్మిదిన్నర లక్షల రూపాయలతో పెద్దపల్లి పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు పెద్దపల్లి పట్టణంలోని 19 మరియు 23 వార్డులో టీ.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులతో ?145.50 (కోటి నలభై తొమ్మిదిన్నర లక్షల రూపాయలతో) పలు సీసీ రోడ్లు, డ్రైనేజీ లు, షెడ్ మరియు కాంపౌండ్ వాల్ నూతన నిర్మాణాలకు ఆదివారం రోజున స్థానిక కౌన్సిలర్లు మరియు వార్డు ప్రజలతో కలిసి శంఖుస్థాపనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుఈ సందర్భంగా మాట్లాడుతూ..పెద్దపల్లి పట్టణాన్ని సుందరికరమైన పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రజలందరూ సహకరించాలి ఎమ్మెల్యే విజయరమణ రావు కోరారు. పెద్దపల్లి పట్టణంలోని 19 మరియు 23 వార్డులలో టీ.ఎఫ్.ఐ.డి.యు.సి నుండి ?149.50 లక్షల నిధులతో (ఒక కోటి నలభై తొమ్మిదిన్నర లక్షల రూపాయలతో) నూతన సీసీ రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని పెద్దపల్లి పట్టణంలో నూతన అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాల నాణ్యత విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అలాగే అధికారులు అందరూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. వార్డులో పర్యటించినప్పుడు మహిళా సోదరీమణులు పలు సమస్యలను మా దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆ సమస్యలను అన్నింటినీ దశల వారీగా పరిష్కరించి తీరుతామని హామీ ఇచ్చారు. గత పాలకుల హయంలో పెద్దపల్లి పట్టణాన్ని అధ్వనమైన స్థితికి తీసుకొచ్చారని ఎక్కడ చూసినా గుంతలతో కూడిన రోడ్లను చూడడం జరుగుతుందని వాటన్నింటినీ మన ప్రజా పాలనలో సుదరికరణగా తీర్చిదిద్దుతామని తెలిపారు. మన ప్రభుత్వ హయంలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ సౌకర్యం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ ఎలాంటి సంక్షేమ పథకాలతో మహిళలకు పెద్ద పీట వేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్, పలు వార్డుల ప్రజలు, మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ

## - ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పి.




నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (నిజం న్యూస్)గ్రామీణ ప్రాంత క్రీడాకారుల క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయిలో విజేతలను చేసేందుకు సి.ఎం. కప్ ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కేంద్ర సమీపంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రారంభమైన క్రీడాజ్యోతి ర్యాలీ జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద ముగిసింది. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వచ్చే నెలలో ప్రారంభం కానున్న సి.ఎం.కప్ క్రీడా పోటీలలో నారాయణపేట జిల్లా నుంచి క్రీడాకారులు పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలని ఆమె ఆకాంక్షించారు. నవంబర్ మొదటి వారంలో సి.ఎం కప్ క్రీడా పోటీలు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులతో హైదారాబాద్ లో రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. గ్రామాల్లో ఉన్న విద్యార్థుల క్రీడా సామర్థ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయి విజేతలుగా నిలిపేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. సీఎం కప్ ర్యాలీకి సంబంధించి ఈ నెల 21 న హైదరాబాద్ లో సెర్ మనీ ఉంటుందని ఆమె తెలిపారు. మన జిల్లాలో కొన్ని ప్రాంతాలలో క్రీడలకు చాలా పేరు ఉందని, రెజ్లింగ్ పోటీలలో ప్రతిభ చాటుతున్న విద్యార్థులు కూడా ఉన్నారని ఆమె చెప్పారు. ముఖ్యంగా క్రీడాకారులు ఎలాంటి సమస్యలు వచ్చిన వాటిని సానుకూలంగా పరిష్కరించుకుంటారన్నారు. జిల్లాకు చెందిన విద్యార్థులు తప్పకుండా ఈ క్రీడల్లో పాల్గొని నారాయణపేట కు రాష్ట్రస్థాయిలో పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం, క్రీడా స్ఫూర్తి అలవడుతుందనీ తెలిపారు. తన చిన్న వయసులో అందరూ చదువుకుంటేనే ఉద్యోగాలు వస్తాయని అనేవారని, ఆటలాడితే రావనే అపోహ ఉండేదని, కానీ ఇప్పుడు చదువుకుంటేనే కాదు.. ఆటలాడితే( క్రీడా కోటలో) కూడా ఉద్యోగాలు వస్తాయని హిందీ నానుడి ని ఈ సందర్భంగా ఎస్పీ ఉదాహరించారు. సి.ఎం.కప్ క్రీడలను జిల్లాలోని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ చైర్మన్ సరాఫ్ నాగరాజు, జిల్లా యువజన సర్వీసుల శాఖ సిబ్బంది సాయి కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాల విద్యార్థిని , విద్యార్థులు, క్రీడాకారులు భారీ సంఖ్యలో ర్యాలీ లో పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించిన కలెక్టర్

## - పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి.




నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 ( నిజం న్యూస్)జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష జరిపారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులపై సంబంధిత అధికారులను వివరణ కోరారు. దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం జరుగుతున్నడంపై ఆమె ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మద్దూర్, కోస్గి మండలాలలోనే అధిక సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండడంపై ఆమె ఆ మండలాల రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను సున్నితంగా హెచ్చరిస్తూ త్వరితగతిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి కిరణ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్లియరెన్స్ కు యాప్ లో ఉత్పన్నమవుతున్న సందేహాలను నివృత్తి చేస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్లియరెన్స్ దశలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మక్తల్ తహాసిల్దార్ సతీష్ కుమార్, మరికల్ ఎంపీడీవో పావని, మద్దూర్ , కోస్గి, నారాయణపేట, ధన్వాడ, మరికల్, నర్వ, ఊట్కూరు, మక్తల్, మాగనూర్, కృష్ణ మండలాల ఆర్.ఐ.లు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# చిలుకానగర్ డివిజన్ లోనీ శ్రీనగర్ కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీలలో 63 లక్షల వ్యయంతో సీసీ రోడ్ పనుల శంకుస్థాపన





## - అభివృద్ధికి కేర్ ఆఫ్ అడ్రస్ చిల్కానగర్, కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21 నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్ లోని శ్రీనగర్ కాలనీలో మరియు ప్రశాంతనగర్ కాలనీలో సుమారు 63 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో దశలమారిగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని సిసి రోడ్డు నిర్మాణంలో భాగంగా స్వీవరగే లైన్ పనులను కూడా చేపడతామని తెలిపారు అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని అన్ని ప్రాంతాలకు సమయం చేస్తున్నామని శ్రీనగర్ కాలనీలో ప్రశాంత్ నగర్ కాలనీలో సీవరేజ్ పనులను కూడా వెంటనే చేపట్టి సిసి రోడ్లను పూర్తి చేసుకుంటున్నామని అన్నారులిలోతట్టు ప్రాంతమైన శ్రీనగర్ కాలనీ ఇంకా కొన్ని సిసి రోడ్లు స్ట్రాం వాటర్ డ్రైన్ మరియు స్వీవరగే లైన్లో వేయవలసిన అవసరం ఉన్నదని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తో చిల్కానగర్ డివిజన్ కు నిధులు వస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు కార్పొరేటర్ గీత ప్రవీణ్ తెలిపారు,కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు కొండల్ ప్రశాంత్ నగర్ కాలనీ అధ్యక్షులు డాక్టర్ విజయ మోహన్ వారి కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు మొదలగు వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారలి

# కల్వకుర్తి లో కేటీఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ శ్రేణుల నిరసన

## - రైతు వ్యతిరేఖి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.
## - ప్రజా పాలన పేరుతో ప్రజలకు మోసం.
## - రైతులకు న్యాయం చేయాలని డిమాండ్.



కల్వకుర్తి పట్టణం ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 20 ( నిజం చెపుతాం ):- కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు(రైతు భరోసా) ఎకరానికి 7500 చొప్పున రెండు పంటలకు(రభి, ఖరీఫ్) గాను 15,000/- వేల రూపాయలను వెంటనే విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కల్వకుర్తి పట్టణంలోనీ మహబూబ్ నాగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్, సీనియర్ నాయకులు పుల్లారెడ్డి, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్, వైస్ చైర్మన్ షాహిద్,బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కృష్ణారెడ్డి డొక్క లింగం, దారమోని గణేష్, కిషోర్ , వాహెద్, మనోహర్ రెడ్డి, సైదులు, రాజు తదిరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల సిఐ కి సన్మానం




మంచిర్యాల జిల్లా నస్పూర్ సెప్టెంబర్ 20 (నిజం చెబుతాం) మంచిర్యాల పోలీస్ స్టేషన్ కి నూతనంగా వచ్చిన సి ఐ ప్రమోద్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ నాయకులు మల్లారెడ్డి నాయకులు చందుపట్ల సురేందర్ రెడ్డి దాట్ల రమేష్ స్వామి పూర్ణ పాల్గొని శాలువా మరియు పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించటం జరిగింది ఇందుకుగాను వారికి ఘనస్వాగతం తెలియజేయడం జరిగింది

# చందపల్లిలో బోనం ఎత్తిన పెద్దపల్లి ఎమ్మెల్యే..



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (నిజం చెపుతాం):- పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి లో శ్రీ భూలక్ష్మి మహాలక్ష్మి గ్రామశిల (బొడ్రాయి) మరియు పోచమ్మతల్లి ప్రతిష్టాపన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లతో మరియు నాయకులతో కలిసి పాల్గొని బోనం ఎత్తుకొని ఆడబిడ్డలందరికి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అంతకు ముందు చందపల్లికి పోచమ్మ బోనాలకు విచ్చేసిన ఎమ్మెల్యేను చందపల్లి నాయకులు ఘనంగా ఘజమాలతో శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు, చందపల్లి ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా విజ్జన్న.



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (నిజం చెపు తాం):- పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు గారి నివాసంలో ఈరోజు హన్మ%శీ%తునిపేట గ్రామ రైతులు, నాయకులు కలిసి వెళ్ళి హన్మ%శీ%తునిపేట గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి మా గ్రామానికి సొంత ఐకేపీ సెంటర్ లేదు అని కోరగా వెంటనే స్పందించి పై అధికారులతో మాట్లాడి రేపు ఉదయం అధికారులను మన గ్రామ శివారునా వున్న శ్రీ సమ్మక్క- సరల్మమ, గుట్ట సైడ్ వున్న ప్రభుత్వ భూమి నీ రేపు ఉదయం అధికారులను పంపించి భూమిని పరిశీలించి జిల్లా కలెక్టర్ మాట్లాడి అతి తొందరగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు..

# ఐద్వా బహిరంగ సభను జయప్రదం చేయండి



## - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి

భద్రాచలం అక్టోబర్ 19 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఆదివారం.నెల21, 22 ,23 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో జరుగుతున్న ఐద్వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు పిలుపునిస్తోంది ఈ మహాసభల సందర్భంగా భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు ఏర్పాటుచేసిన జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు ఎం.బి నర్సారెడ్డి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు మహా ర్యాలీ బహిరంగ సభ ఉన్నందున ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న ఆల్ ఇండియా ఐద్వా నాయకురాలు బృందా కరత్ మరియు ఆల్ ఇండియా నాయకులు పాల్గొంటున్నారు కావున శ్రామిక రంగంలో పనిచేస్తున్న మహిళలు, స్కీం వర్కర్లు ,పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి పిలుపునిచ్చారు కావున జిల్లాలో ఉన్నటువంటి వేలాదిమంది మహిళా కార్మికులు ఈ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము.